Published from Tirupathi

PRGI NO:APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



తిరుపతి జిల్లాలో జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ .. ఒక చారిత్రాత్మక ఘట్టం

తిరుపతి
Tirupathi

సంపుటి:01 | సంచిక:08 | బుధవారం | సెప్టెంబరు 10, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ

Vol.No.01 | Issue No.08 | Wednesday | 10 September 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru , Tirupathi Circulated at AndhraPradesh & Telangana



## రాష్ట్ర వృద్ధి జాతీయ సగటును దాటింది

**●జీఎస్డీపీ తొలి త్రైమాసికంలో రెండంకెల పురోగతి ●గతేడాది కన్నా మెరుగైన ఫలితాలు - 10.50 శాతం వృద్ధి నమోదు●రూ.3,57,894 కోట్లకు చేరిన జీవీఏ విలువ●2025-26 తొలి త్రైమాసిక అంచనాలు సమర్పించిన రాష్ట్ర ప్రణాళిక శాఖ●సుస్థిర ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాల యంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధిం చాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.

అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం : సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసు కునేందుకు నిపుణులతో ప్రత్యే కంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యా ట క రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీ గా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు.

పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి: జాతీయ సగటును మించి 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

## భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్



న్యూఢిల్లీ:భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. ఎన్డీయే అభ్యర్థిగా బరిలో నిలిచిన సీపీ రాధాకృష్ణన్... ఇండి కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిపై విజయం సాధించారు. దీంతో భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి పోలింగ్ నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగి యగా, సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా ఉన్న రాజ్యసభ సెక్రటరీ జనరల్ అయిన పీసీ మోదీ వెల్లడించారు. సీపీ రాధాకృష్ణన్ విజయం సాధించినట్టుగా ప్రకటించారు.''ఓట్ల లెక్కింపు ప్రక్రియలో భాగంగా తొలుత బ్యాలెట్ పేపర్లను పరిశీలించాం. ఒక పోస్టల్ బ్యాలెట్ కూడా పేపర్ వచ్చింది. మొత్తంగా 767 ఓట్లు పోలయ్యాయని... అందులో 752 వ్యాలిడ్ అయ్యాయి. 15 ఓట్లు చెల్లనివిగా గుర్తించాం. నిబంధనల ప్రకారం... ఉపరాష్ట్రపతి విజయానికి కావాల్సిన కోటా ఓట్లు 377. ఎన్డీయే అభ్యర్థి, మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ 452 మొదటి ప్రాధాన్యత ఓట్లు పొందారు. ఆయన భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ప్రతిపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి 300 మొదటి ప్రాధాన్యత ఓట్లు సాధించారు'' అని పీసీ మోదీ తెలిపారు.జగదీప్ ధన్‌కర్ ఆకస్మిక రాజీనామాతో ఉప రాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియను చేపట్టింది. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఎన్డీయే తమ అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ప్రకటించగా... ఇండీ కూటమి తమ అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని బరిలో నిలిపింది.ఉప రాష్ట్రపతి ఎన్నికల బరిలో ఒకరి కంటే ఎక్కువ అభ్యర్థులు నిలవడంతో పోలింగ్ అనివార్యమైంది. దీంతో ముందుగా విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 9న పోలింగ్ నిర్వహించింది. ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ ఈరోజు ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగా... సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

మిగతా 2లో..



## పంటల భీమా పేరుతో రైతులను జగన్ మోసం చేశాడు

**●అన్నదాతను మోసగించారు ●నాడు రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు ●గతంలో యూరియా కోసం రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు●ఉద్యాన పంటలకు మద్దతు ధరలు ప్రకటించారు●ఒక్క కేజీ కూడా కొనలేదు ●వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య, ఆక్వా రంగాలు పూర్తిగా దెబ్బతిన్నాయి●వైసీపీ పాలనలో రైతులు మోస పోయారు... ●కూటమి పాలనలో రైతులు నమ్మకంగా ముందుకు సాగుతున్నారు●రైతు సంతోషం కోసం, అన్నదాత ఆర్థిక అభివృద్ధికై కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది●మంత్రి అచ్చెన్నాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి,అనంతపురం: వైసీపీ పాలనలో రైతులను నరకం అనుభవించేలా చేశారని, యూరియా కోసం రైతులు రాత్రిళ్లు క్యూలలో నిలబడ్డారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.

మిగతా 2లో..

## రెండేళ్ల క్రితం ఇదే రోజున మా నాన్నను అన్యాయంగా అరెస్ట్ చేశారు: నారా లోకేశ్

**●తండ్రి చంద్రబాబు అరెస్టును గుర్తుచేసుకున్న నారా లోకేశ్ ●చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి రెండేళ్లు పూర్తి●ప్రజాస్వామ్యానికే అది ఒక చీకటి అధ్యాయం అని వ్యాఖ్య●ఆనాటి బాధ ఇప్పటికీ ఉందన్న లోకేశ్●న్యాయం, నిజం కోసం పోరాటం కొనసాగిస్తాం అని స్పష్టీకరణ ●ప్రజలపై నాన్న నమ్మకమే మాకు స్ఫూర్తి అని వెల్లడి**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



తన తండ్రి చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. "రెండేళ్ల క్రితం.. ఇదే రోజున... మా నాన్న చంద్రబాబు గారిని అన్యాయంగా అరెస్ట్ చేశారు అంటూ ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఈ ఘటన మా కుటుంబంలోనే కాదు, ప్రజాస్వామ్యంలోనే ఒక చీకటి అధ్యాయంగా నిలిచిపోయింది. ఆ బాధ ఇప్పటికీ మిగిలే ఉంది... అయినప్పటికీ మా సంకల్పం మరింత బలపడింది.

మిగతా 2లో..




## ఆవుగుట్ట అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

## రెడ్ల సమస్యలపై వైయస్ జగన్ ను కలిసిన ఆర్ సి డి ఎస్ రాష్ట్ర కమిటీ



## తెలంగాణలో విద్యాభివృద్ధికి అండగా నిలవండి

**●కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వినతి●యంగ్ ఇండియా స్కూళ్లు, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి రూ.30 వేల కోట్ల వ్యయం..**



ఢిల్లీ: తెలంగాణ విద్యా రంగంలో సమూలమ ార్పులు తేవడానికి తాము చేస్తున్నకృషికి మద్దతు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో నార్త్ బ్లాక్‌లోని ఆమె కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్లు సీఎం తెలిపారు. ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని...

మిగతా 2లో..



## యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి

**●అసత్య ప్రచారాలతో వైసిపి కుటిల రాజకీయం●వానపల్లి సొసైటీకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు.**



లోపలి పేజీలో



## రాయల సీమలో రాజకీయ రత్నాలు.. !







ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాయలసీమ ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధులు కొంతమంది వివాదాలకు కేంద్రంగా మారితే మరికొందరు మాత్రం పనితీరులో మెరుగైన విధానాలను అనుసరిస్తూ ముందుకు సాగుతున్నారు. వీరు సీమ టపాసుల మాదిరిగా అభివృద్ధిలో దూసుకుపోతున్నారు. రాయల సీమ రాజకీయ రత్నాలుగా పేరుతెచ్చుకుంటున్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి రాయలసీమలోని ప్రతి జిల్లాలోనూ పర్యటిస్తూ రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రహదారులు నిర్మించే విషయంపై ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.అదేవిధంగా మంత్రి సవిత కూడా అన్ని జిల్లాల్లోనూ పర్యటిస్తూ బీసీ సంక్షేమ శాఖ

మిగతా 2లో..

## రాష్ట్ర వ్యాప్తంగా 'అన్నదాత పోరు' విజయవంతం



**●వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో శాంతియుతంగా ర్యాలీలు●పోలీసుల ఆంక్షలను లెక్కచేయకుండా పాల్గొన్న రైతులు● రాష్ట్ర వ్యాప్తంగా 74 ఆర్డీఓ, సబ్ కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు●ఎక్కడికక్కడ వైయస్సార్సీపీ నాయకుల అరెస్టులు ●గ్రామ స్థాయి నాయకులకూ పోలీసుల నోటీసులు●నిరసన ర్యాలీలో పాల్గొంటే కేసులు పెడతామని హెచ్చరికలు● అయినా లెక్కచేయకుండా వేలాదిగా తరలివచ్చిన రైతులు ●ఈ రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు త్వరలోనే వస్తాయి● పోలీసుల తీరుపై ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఆగ్రహం**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమం విజయవంతం అయిందని ఎమ్మెల్సీ, వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జి లేళ్ల అప్పిరెడ్డి వివరించారు.

తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసుల ఆంక్షలను సైతం లెక్కచేయకుండా ఈ నిరసన కార్యక్రమంలో రైతులు వేలాదిగా పాల్గొన్నారని అన్నారు.

మిగతా 2లో..

ప్రజాభూమి

బుధవారం ,సెప్టెంబరు 10, 2025



# రాయల సీమలో రాజకీయ రత్నాలు.. !

మొదటిపేజీ తరువాయి

ఆధ్వర్యంలోని విద్యాసంస్థల పనితీరును మెరుగుపరిచే దిశగా పనిచేస్తున్నారు. అదేవిధంగా బీసీ సంక్షేమ హాస్టళ్లను కూడా మెరుగుపరుస్తున్నారు. ఇక రాయలసీమకే చెందిన కొందరు ఎమ్మెల్యేల పనితీరు కూడా బాగుందనే టాక్ వినిపిస్తోంది. ఇలాంటి వారిలో పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన పల్లె సింధూర రెడ్డి, సింగన మల నియోజకవర్గం చెందిన మహిళా ఎమ్మెల్యే సహా దాదాపు 22 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగుందన్నది ప్రభుత్వానికి అందిన సమాచారం.ఇటు అభివృద్ధి పరంగా అటు సంక్షేమం పరంగా కూడా ప్రజలకు చెరువగా ఉంటున్నారు. ముఖ్యంగా ప్రజల సమస్యలు తెలుసు కునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే.. వివాదాస్పద ఎమ్మెల్యేలు హైలెట్ అవుతుండగా పనితీరును మెరుగుపరుచు కుని ప్రజలకు చేరు అవుతున్న ఎమ్మెల్యేల పనితీరు మాత్రం పెద్ద హైలెట్ కావడం లేదు. ఈ విషయంలో సదరు ఎమ్మెల్యేలు కొంత దృష్టి పెట్టి.. చేస్తున్న పనికి, అభివృద్ధికి ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం అభిప్రాయపడు తోంది.పనులు చేయడమే కాదు దానికి సంబంధించిన ప్రచారాన్ని కూడా చేసుకోవాలని ఇటీవల సీఎం చంద్ర బాబు ఎమ్మెల్యేలకు సూచించారు. వివాదాస్పద నాయకులు ఎలా ఉన్నా పని తీరులో దూసుకుపోతున్న వారు మాత్రం హైలెట్ కాలేకపోతున్నారన్నది సీఎం చంద్రబాబు చెబుతున్న మాట. ఈ నేపథ్యంలో పనిచేస్తున్న వారు తమ పనులను ఎప్పటిక ప్పుడు ప్రజలకు వివరించటం, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం ద్వారా ఈ తరహా వెనుకబాటు నుంచి బయటపడే అవకాశం ఉందన్నది చంద్రబాబు చెబుతున్న మాట, మరి ఏం చేస్తారనేది చూడాలి.

# సంపాదకీయం

## పసిడిని పసిగట్టి, ఆపదను దాటే వ్యూహం..



ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో డాలర్ ఆధిపత్యానికి ముప్పు పొంచి ఉంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో పరాయి దేశాల వద్ద ఉన్న తమ సంపద ఏ క్షణమైనా స్తంభించిపోవచ్చనే భయం ప్రపంచ దేశాలను వెంటా డుతోంది. క్రెయిన్ యుద్ధం సమయంలో రష్యాకు ఎదురైన అనుభవం ఈ భయాన్ని మరింత పెంచింది. అమెరికా, పశ్చిమ దేశాలు రష్యాకు చెందిన 300 బిలియన్ డాలర్ల రిజర్వులను స్తంభింపజేయడంతో డాలర్ పై ఆధారపడటం ఎంత ప్రమాదకరమో ప్రపంచానికి స్పష్టమైంది. ఈ పాఠాన్ని ముందుగానే పసిగట్టిన భారత్, డాలర్ బంధాల నుంచి విముక్తి పొంది, పసిడి వైపు అడుగులు వేస్తోంది. భారత ఆర్థిక వ్యవస్థను డాలర్ ప్రమాదాల నుంచి కాపాడటానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) ఒక పటిష్టమైన వ్యూహాన్ని అనుసరిస్తోంది. ఆర్బీఐ కేవలం డాలర్లలోనే కాకుండా వివిధ కరెన్సీల్లో, అత్యంత భద్రమైన ఆస్తి అయిన బంగారం రూపంలో కూడా తమ విదేశీ మారక నిల్వలను పెంచుకుంటోంది. ఈ విషయాన్ని స్వయంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల బహిరంగంగా అంగీకరించారు. అమెరికా ట్రెజరీ సెక్యూరిటీల్లో భారత్ పెట్టుబడులు గణనీయంగా తగ్గుతున్నాయి. 2023 జూన్‌లో 235 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ పెట్టుబడులు, 2024 జూన్ నాటికి 227.4 బిలియన్ డాలర్లకు పడిపోవడం ఈ వ్యూహానికి నిదర్శనం.డాలర్ పై ఆధారపడటం ఎంత ప్రమాదకరమో అమెరికాలో ట్రంప్ వర్గం ఇస్తున్న ప్రకటనలు మరింత స్పష్టం చేస్తున్నాయి. భారత్ దిగుమతులపై భారీ టారిఫ్‌ల బెదిరింపులు, సాఫ్ట్‌వేర్ రంగంపై పరోక్ష హెచ్చరికలు, రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై తీవ్ర ఆరోపణలు - ఇవన్నీ భారత్‌కు ఒక రకమైన సంకేతాలని విశ్లేషకులు చెబుతున్నారు. ట్రంప్ సలహాదారు నవారో నుంచి వాణిజ్య సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ వరకు, అమెరికా లేకుండా భారత్ ముందుకు వెళ్లలేదనే స్వరం గట్టిగా వినిపిస్తున్నారు. ఇలాంటి బెదిరింపులకు తలొగ్గకుండా, భారత్ తన ఆర్థిక భద్రతను బలోపేతం చేసుకోవడానికి కట్టుబడి ఉంది.రష్యాకు ఎదురైన దుర్ఘటన తర్వాత, అనేక దేశాల కేంద్ర బ్యాంకులు డాలర్ రిజర్వులను తగ్గించి, బంగారం వైపు మళ్లుతున్నాయి. బంగారం, ఏ దేశం కరెన్సీకి గానీ, రాజకీయాలకు గానీ కట్టుబడి ఉండదు. ఇది ఒక విశ్వసనీయమైన, దీర్ఘకాలిక భద్రతను అందిస్తుంది. ఆర్బీఐ కూడా ఇదే మార్గాన్ని అనుసరిస్తోంది. 2023లో భారత్ వద్ద బంగారం నిల్వలు 841 టన్నులుగా ఉండగా, 2024లో అవి 880 టన్నులకు చేరాయి. ఇది కేవలం ఒక సంవత్సరంలో వచ్చిన గణనీయమైన పెరుగుదల.భారత్ కేవలం బంగారం నిల్వలను పెంచుకోవడమే కాకుండా, విదేశాల్లో ఉన్న తమ బంగారాన్ని స్వదేశానికి తరలించే ప్రక్రియను కూడా వేగవంతం చేసింది. 2020లో 292 టన్నుల బంగారం మాత్రమే దేశంలో ఉండగా, ఇప్పుడు అది 512 టన్నులకు పెరిగింది. గత ఏడాది ధన్‌తేరస్ సందర్భంగా ఏకంగా 102 టన్నుల బంగారాన్ని లండన్ నుంచి భారత్‌కు తరలించారు. అయినా ఇంకా 300 టన్నులకు పైగా బంగారం లండన్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద ఉన్నట్లు సమాచారం. నిపుణుల హెచ్చరికలు విదేశాల్లో నిల్వ ఉన్న బంగారానికి కూడా ప్రమాదం పొంచి ఉందని ఆర్బీఐ మాజీ డిప్యూటీ గవర్నర్ మైఖేల్ పాత్రో హెచ్చరిస్తున్నారు. సంక్షోభ సమయాల్లో వాటిని తిరిగి తెచ్చుకోవడం చాలా కష్టమని, ఆంక్షలు, ఆదేశాలతో అవి స్తంభించిపోయే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే డాలర్ పై ఆధారాన్ని తగ్గించి, విదేశీ నిల్వలను భిన్న రూపాల్లో విస్తరించుకోవడం ముఖ్యమని ఆయన సూచించారు. ప్రపంచంలో భౌగోళిక రాజకీయాల ప్రాముఖ్యత పెరుగుతున్న నేపథ్యంలో డాలర్ ఆధిపత్యం ఒక పదునైన కత్తిలా మారింది. రష్యా ఉదాహరణ నుంచి పాఠం నేర్చుకున్న భారత్, ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటూ తన ఆర్థిక భవిష్యత్తును సురక్షితం చేసుకుంటోంది. బంగారం నిల్వలను పెంచుకోవడం, విదేశాల్లో ఉన్న బంగారాన్ని స్వదేశానికి తెచ్చుకోవడం - ఈ చర్యలు భారత్ భద్రతా వ్యూహానికి నిదర్శనాలు. భవిష్యత్తులో డాలర్ ప్రభావం తగ్గినా, బంగారం మాత్రం ఒక సురక్షిత ఆస్తిగా నిలిచి, భారతదేశ ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతుందని నిపుణులు భావిస్తున్నారు.

# తెలంగాణలో విద్యాభివృద్ధికి అండగా నిలవండి

మొదటిపేజీ తరువాయి

మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయన్నారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని... 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చిందని... వాటి చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన నేపథ్యంలో వాటి రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, పోరిక బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్

మొదటిపేజీ తరువాయి

అయితే ఉభయసభల్లో ఎన్డీయే కూటమికి ఈ ఎన్నికను నెగ్గేందుకు సరిపోయే సంఖ్యాబలం ఉండంతో సీసీ రాధాకృష్ణన్‌ను విజయం వరించింది.ఇక, పార్లమెంట్ ఉభయ సభలకు ప్రాతినిథ్యం వహించే సభ్యుల మొత్తం సంఖ్య 788 కాగా, ఏడు స్థానాలు ఖాళీగా ఉండటంతో ప్రస్తుతం సభ్యుల సంఖ్య 781గా ఉంది. అయితే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మొత్తం 13 మంది ఎంపీలు ఓటు వేయలేదు. ఈ ఎన్నికకు బీజేడీ, బీఆర్ఎస్, శిరోమణి అకాలీదళ్ పార్టీలు ఉపరాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. బీజేడీకి ఏడుగురు సభ్యులు, బీఆర్ఎస్‌కు నలుగురు సభ్యులు, శిరోమణి అకాలీదళ్‌కు ఒక సభ్యులు ఉన్నారు. ఈ 12 మంది ఎంపీలతో పాటు మరో స్వతంత్ర ఎంపీ కూడా ఓటు వేయలేదు.

# రెండేళ్ల క్రితం ఇదే రోజున మా నాన్నను అన్యాయంగా అరెస్ట్ చేశారు

మొదటిపేజీ తరువాయి

ఆయన ధైర్యం, హుందాతనం, ఆంధ్రప్రదేశ్ ప్రజలపై అచంచలమైన నమ్మకం... న్యాయం, సత్యం కోసం మా పోరాటానికి స్ఫూర్తినిస్తోంది" అంటూ లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 'అన్నదాత పోరు' విజయవంతం

మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం అన్నదాత పోరును అడ్డుకునేందుకు హౌస్ అరెస్టులు, ముందస్తు నోటీసులతో విఫలయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఈ కూటమి ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు త్వరలోనే రానున్నాయని లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే... పంటలకు గిట్టుబాటు ధర, యూరియా కొరత, ఉచిత పంటల బీమా అమలు, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అన్నదాత పోరు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 74 చోట్ల ఆర్డీఓ కార్యాలయాలతోపాటు సబ్ కలెక్టర్ కార్యాలయాల వద్ద వైయస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు విజయవంతం అయ్యాయి. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకులు వైయస్ జగన్ ఆదేశాల మేరకు ఆర్డీఓలకు వినతిపత్రాలు అందజేయడం జరిగింది. వైయస్సార్‌సీపీ నిరసన కార్యక్రమానికి పిలుపునిస్తే ఈ ప్రభుత్వం ఉలిక్కిపడింది. గ్రామ స్థాయిలో ఉన్న నాయకులకు నిరసన కార్యక్రమంలో పాల్గొనకూడదని నోటీసులిచ్చి కేసులు పెడతామని బెదిరించారు. ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేశారు. అయినా అవన్నీ లెక్క చేయకుండా ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించడానికి రాష్ట్ర వ్యాప్తంగా రైతులు కదంతొక్కారు. శ్రీకాకుళం నుంచి హిందూపురం వరకు వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు నిరసన ర్యాలీల్లో పాల్గొనకుండా హౌస్ అరెస్టులతో పోలీసులు అడ్డుకున్నారు. దీనిపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత రావడంతో మేము అడ్డుకోవడం లేదని డీజీపీ కార్యాలయం వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చిందంటే దీన్ని ఏమనుకోవాలి? రైతులంతా వేలాదిగా రోడ్లపైకొచ్చి ధర్నాలు చేయడం చూసి అడ్డుకోవడం మంచిది కాదని గ్రహించి ఈ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇది మంచి ప్రభుత్వం అని చెప్పుకుంటూ ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కేస్తారా? ఎలాగైనా అన్నదాత పోరు కార్యక్రమాన్ని అడ్డుకోవాలని అడుగడుగునా నిర్బంధాలు విధించారు. ఇదేనా ప్రజాస్వామ్యం? ఇలాంటి బెదిరింపులకు, ఆంక్షలకు వైయస్సార్‌సీపీ వెనకడుగు వేసే ప్రసక్తే ఉండదు. నష్టపోయిన రైతుల పక్షాన వైయస్సార్‌సీపీ పోరాడుతూనే ఉంటుంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. మెడలు వంచైనా రైతుల డిమాండ్లు సాధించుకుంటాం. రైతులను ఆదుకోవాలన్న చిత్తశుద్ధి లేదునాలుగోసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నా ఇప్పటికీ వ్యవసాయం దండగ అనే తన సిద్ధాంతానికే కట్టుబడి చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. కాబట్టే రైతులు వ్యవసాయంలో నష్టాల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.రైతులను ఆదుకోవాలన్న చిత్తశుద్ధి వారిలో కనిపించడం లేదు. యూరియా కోసం రెండు నెలలుగా రైతులు పంపిణీ కేంద్రాల వద్ద రోజంతా క్యూలైన్లలో నిలబడుతున్నా కనీసం బస్తా కూడా ఇవ్వడం లేదు. రైతులు ధర్నాలు చేస్తుంటే సీఎం చంద్రబాబు వారికి పార్టీల ముద్ర వేసి బెదిరింపులకు దిగుతున్నారు. టీడీపీ అనుకూల పత్రికల్లో సైతం యూరియా కొరత మీద రోజూ ఏకరువు పెడుతున్నారు. వ్యవసాయాన్ని కూడా రాజకీయం చేయడం దుర్మార్గం. రైతుల సంక్షేమాన్ని పణంగ పెట్టి మరీ వ్యవసాయరంగానికి పంపిణీ చేయాల్సిన యూరియాను బ్లాక్ మార్కెట్‌కి తరలించి జేబులు నింపుకుంటున్నారు. భోజనాల కోసం నిలబడినప్పుడు యూరియా కోసం క్యూలైన్లలో నిలబడ లేరా అని మంత్రి అచ్చెన్నాయుడు రైతులను హేళనగా మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనం. ఒకపక్క యూరియా కొరత లేదంటూనే, రాష్ట్రానికి యూరియా తెప్పించడానికి కేంద్రంతో మాట్లాడుతున్నామని సీఎం చంద్రబాబు ఎలా చెబుతున్నారు? భూమిని నమ్ముకుని మనందరికీ పట్టెడన్నం పెడుతున్న రైతును కన్నీరు పెట్టిస్తున్నారు. అడుగడుగునా రైతులను ఇబ్బంది పెడుతున్న ఈ ప్రభుత్వం వారి ఉసురు తగిలి కొట్టుకుపోవడం తథ్యం. తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులైన రైతులే ఈ పాలన చూసి విసిగిపోయారు. కొన్నిచోట్ల వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగు విస్తీర్ణం 60 శాతానికి పడిపోయింది. అవసరాలు సగానికి తగ్గినా యూరియాను పంపిణీ చేయలేకపోతున్నారంటే ఈ ప్రభుత్వం ఎంత దారుణంగా విఫలమైందో అర్థమైపోతుంది. పేపర్ల మీద మాత్రం యూరియా సమృద్ధిగా ఉందని చూపిస్తున్నారు. విత్తనం నుంచి విక్రయం వరకు రైతును చేయి పట్టి నడిపించిన ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుంది. కానీ నేడు చంద్రబాబు నేతృత్వంలో వ్యవసాయాన్ని దెబ్బతీయాలనే కుట్రతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని లేళ్ళ అప్పిరెడ్డి మండిపడ్డారు.

# పంటల భీమా పేరుతో రైతులను జగన్ మోసం చేశాడు

మొదటిపేజీ తరువాయి

అనంతపురం జిల్లా పర్యటనలో మంత్రి అచ్చెన్నాయుడు సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభాప్రాంగణం వద్ద మంత్రి మీడియాతో మాట్లాడారు. జగన్ ఉచిత పంటల భీమా పేరుతో రైతులను మోసం చేశాడని, ఉద్యాన పంటలకు మద్దతు ధరలు ప్రకటించినా ఒక్క కేజీ కూడా కొనలేని చేతకాని వాడు జగన్ అని మండిపడ్డారు. వ్యవసాయ , పశు సంవర్ధక , మత్స్య రంగాలను సర్వనాశనం చేసి, నేడు కూటమి ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ క్షణక్షణం పని చేస్తోందని, రైతులు ఇబ్బంది పడకుండా ముందుగానే యూరియా, విత్తనాలు, భీమా, మద్దతు ధరలతో సహాయాన్ని అందిస్తోందని అని తెలిపారు. రైతు సంతోషంగా ఉంటేనే గ్రామం, రాష్ట్రం బాగుంటాయని, రైతును మోసం చేసిన వైసీపీ పాలనకు రైతులు గుణపాఠం చెప్పారని, రైతు సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.సరళీకృతంగా యూరియా సరఫరావైసీపీ ప్రభుత్వ కాలంలో యూరియా కొరతతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారని మంత్రి తెలిపారు.

ఈ ఏడాది 81వేల హెక్టార్లలో అధికంగా పంటలు వేయడం మరియు వ్యవసాయంలో యూరియా వాడకాన్ని తగ్గించమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం వలన రైతులు భయపడి, భవిష్యత్ అవసరాల కొరకు యూరియాని అధికంగా కొనుగోలు చేయటం వలన యూరియా డిమాండ్ అనూహ్యంగా పెరిగిందన్నారు. మధ్యలో ఒక నెల డ్రై స్పెల్ వచ్చి తరువాత ఒకేసారి వర్షాలు విస్తారంగా పడటం వలన ఎరువుల అవసరం పెరిగి యూరియా సరఫరా పై ఒత్తిడి పెరిగిందని, వాస్తవానికి ఖరీఫ్ సీజన్ కి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటికే 6.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని తెలిపారు. నేటివరకు 5.97 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరగగా, ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా షాపుల్లోనూ మరియు ఆర్.ఎస్.కే. ల ద్వారా అమ్మకానికి సిద్దంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో కేంద్ర ప్రభుత్వం అదనంగా 49,367 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించారని, దీంతో పూర్తి స్థాయిలో రైతులకు యూరియా అందుబాటులో ఉండి, యూరియా కొరత పూర్తిగా తీరిపోతుందన్నారు. రాబోయే రబీ కాలానికి అవసరమైన 9.3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కూడా ముందస్తుగానే కేంద్రం ఇప్పటికే కేటాయించిందని తెలిపారు. 50% ప్రయివేటు డీలర్లు, 50% ప్రభుత్వ సంస్థల ద్వారా యూరియా గతంలో అమ్మగా, ప్రభుత్వానికి రవాణా ఖర్చులు పెరిగినప్పటికీ, 70% ప్రభుత్వం ద్వారా మరియు 30% ప్రయివేటు డీలర్ల ద్వారా యూరియా అమ్మకాలు ప్రారంభించామని అన్నారు. RSK సేవలు మరింత మెరుగుపరిచామని, YCP ప్రభుత్వ హయాంలో ఒక సంవత్సరానికి సరాసరి RSKల ద్వారా 255 కోట్ల విలువ చేసే యూరియా అమ్మకాలు జరగగా, కూటమి ప్రభుత్వ హయాంలో 2024-25 సంవత్సరంలో RSKల ద్వారా 292కోట్ల విలువ చేసే యూరియాను సరఫరా చేసామని తెలియజేశారు.విత్తనాలు & భీమా అందచేస్తూ ప్రోత్సాహకాలువైసీపీ కాలంలో విత్తనాలు ఆలస్యంగా, తక్కువ నాణ్యతతో చేరాయని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 130 కోట్లు ఖర్చు చేసి 7.37 లక్షల మంది రైతులకు రాయితీతో 4.08 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందించామని తెలిపారు.

కంటింజెంట్ విత్తనాలను 80% రాయితీతో ఇచ్చామని అన్నారు. పంటల భీమా విషయంలో వైసీపీ హయాంలో రైతులు మోసపోయారని, ఉచిత భీమా అంటూ మోసగించి, ప్రీమియం చెల్లింపులు చేయకుండా వదిలేశారని మండిపడ్డారు. 2019 తరువాత పంటల భీమా పూర్తిగా విఫలం అయిందని, 2018-19 తరువాత ఏ రబీ సీజన్లో కూడా ఎలాంటి భీమా పరిహారం చెల్లించలేదని తెలిపారు. ఉచిత పంటల భీమా అని చెప్పి 2020-21లో ఖరీఫ్ కి మాత్రమే అమలు చేసి చేతులు దులుపుకున్నారని, తరువాత PMFBYతో కలిసి ఉచిత పంటల భీమా అమలు చేస్తాం అని ప్రకటించి, రైతుల వాటా, రాష్ట్రం వాటా రెండిటినీ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది అని హామీ ఇచ్చి, 2022 ఖరీఫ్ తరువాత ప్రీమియం సబ్సిడీ చెల్లింపు చేయకుండా ఇచ్చిన హామీని గాలికి వదిలేసి, రైతులను నట్టేట ముంచారని, దీని కారణంగా 2022-23 రబీ నుండి రైతులకు భీమా పరిహారం సరైన సమయానికి చెల్లించక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కూటమి కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలిచి, సమయానికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటోందని స్పష్టంచేశారు.

ఉద్యానవన పంట హబ్ గా రాయలసీమ

రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యానవన పంటల హబ్ గా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పాన్ని, గత ప్రభుత్వ పాలకులు సర్వనాసనం చేసారు. డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాన్ని రాయలసీమలో ప్రతి ఎకరానికి 100% ఇవ్వాలనే సంకల్పంతో 2014-19లో ప్రణాళికాబద్ధంగా పనిచేసాము. అందులో భాగంగా డ్రిప్ పరికరానికి మా ప్రభుత్వం 90 శాతం రాయితీని కల్పించగా, మీ ప్రభుత్వం దానిని 70% కి తగ్గించింది. SC & STలకి కూటమి ప్రభుత్వం ఇచ్చిన 100% రాయితీని, 90%కి తగ్గించింది. అదేవిధంగా, మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు చెల్లించాల్సిన 1166 కోట్ల బకాయిలను చెల్లించకపోవటంతో, రాష్ట్రంలో డ్రిప్ ఇరిగేషన్ పూర్తిగా సర్వనాసనం అయింది.

దీంతో కేంద్రం ఇచ్చే నిధులను ఉపయోగించుకోవడానికి కూడా కంపెనీలు ముందుకు రాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక, గత ప్రభుత్వం చెల్లించకుండా ఉంచేసిన బకాయిలను చెల్లించటంతో పాటు, రాయలసీమ జిల్లాకు రాయితీని 70% నుండి 90%కి పెంచాము. అదేవిధంగా, SC & ST రైతులకి 90% నుండి 100% రాయితీని పెంచాము. దీంతో, మైక్రో ఇరిగేషన్ అమలులో దేశంలోనే మన రాష్ట్రం ప్రధమ స్థానం పొందింది. అదేవిధంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు దూర దృష్టితో, ఆయిల్ పామ్ సాగులో కూడా మన రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానం లో ఉండగా, గత YCP ప్రభుత్వంలో ఆయిల్ పామ్ సాగుకి కేంద్రం ఇచ్చే నిధులు కూడా వారు వినియోగించుకోలేదు. దీనివలన రైతులు రూ.194/-ల మొక్కను బ్లాక్ మార్కెట్ లో రూ.400/- నుండి రూ.500/- వరకు కొనాల్సిన పరిస్థితి వచ్చింది. కాని మా ప్రభుత్వం అదే ఆయిల్ పామ్ మొక్కని రాయితీ పై ఉచితంగా రైతులకు అందిస్తున్నాము.మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వంవైసీపీ ప్రభుత్వం మత్స్యకారులను దెబ్బతీశింది. కానీ కూటమి ప్రభుత్వం సముద్ర వేట నిషేధ కాల భృతిని కుటుంబానికి రూ.10,0 00/- నుండి రూ.20,000/-లకు పెంచాము. తద్వారా, అర్హులైన 1,21,433 మంది మత్సకారులకు 242.8కోట్లు చెల్లించాము. గతంలో అనేక కారణములు చెప్పి తొలగించిన 21,000 మంది మత్సకారులకు పథకాన్ని వర్తింపచేసాము. గత ప్రభుత్వం బకాయి పడ్డ మత్స్యకారులకు ఇచ్చే డీజిల్ రాయితీని మా ప్రభుత్వం చెల్లించి, ప్రస్తుత బడ్జెట్ లో 50కోట్ల రూపాయలు కేటాయించాము. మరణించిన 63 మంది మత్స్య కారులకు 3.15కోట్లు నష్ట పరిహారం చెల్లించాము 88 కోట్లతో బాపట్లలో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ ఏర్పాటు చేస్తున్నాం. ఆక్వా చెరువుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సరళతరం చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణ 3

బుధవారం , 10 సెప్టెంబర్, 2025

# తిరుపతి జిల్లాలో ప్రప్రథమంగా జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ నిర్వహించబడడం ఒక చారిత్రాత్మక ఘట్టం.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్.

ప్రజా భూమి,తిరుపతి,






ఈ నెల 14, 15 తేదీలలో తిరుపతిలో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ ను ప్ర ప్రథమంగా మన రాష్ట్రం, మన తిరుపతి జిల్లా నందు జరగనున్న జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ కు గర్వించదగ్గేలా కలిసికట్టుగా నిర్వహిద్దామని ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ శ్రీ ప్రసన్నకుమార్, జాయింట్ కలెక్టర్ శ్రీ శుభం బన్సల్ తో కలిసి జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరం నందు కాన్ఫరెన్స్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం ఉదయం స్థానిక కల్లెక్టరేట్ లోని సమావేశ మందిరం లో ఈ నెల 14,15 వ తేదీలలో తిరుపతి జిల్లా నందు జరగనున్న జాతీయ మహిళా సాధికారిత కాన్ఫెరెన్స్ ను దిగ్విజయంగా నిర్వహించుటకు లైజన్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించుట పై దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ మన రాష్ట్రం, మన జిల్లా నందు మొట్ట మొదటి సారిగా జరుగుతుందని, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి మహిళా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చు ప్రముఖులకు ఎలాంటి లోటుబాట్లు లేకుండా, అవాంతరాలు ఏర్పడకుండా మౌలిక వసతులను కల్పించాలని దానికి తగ్గట్లుగా లైజాన్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు 4 రోజుల పాటు విధులు కేటాయించిన ప్రతి అధికారి సమన్వయంతో లోటుపాట్లు లేకుండా వారికి కేటాయించిన విధులను నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా వారికి వసతి, రవాణా, భద్రత, వైద్య సదుపాయాలు, ప్రోటోకాల్ ఏర్పాట్లపై విభాగాల వారీగా అధికారులకు విధులు కేటాయించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి అందరి మన్ననలు పొంది వచ్చిన ప్రముఖులు తిరుపతిలో జరిగిన కార్యక్రమం విజయంతంగా నిర్వహించారని, తెలిసేలా అందరు అధికారులు సమన్వయంతో వారి విధులను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారులకి స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్ర మౌళి శిక్షణా తరగతులు నిర్వహించి వారికి వచ్చు ప్రముఖులతో ఎలా వ్యవహరించాలనే విషయాలపై తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ కార్యాలయపు సిబ్బంది, రెవెన్యూ డివిజన్ అధికారి రామ్ మోహన్, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ శివరాం నాయక్, జిల్లా అధికారులు, లైజనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





మంత్రి పాలెం శ్రీశ్రీశ్రీ గణ నాథుడు నిమజ్జనం లో జెర్రి పోతుల అప్పారావు, అల్లుమల్ల రాజు, సేనాపతి గంగరాజు, సనివాడ సత్తిరాజు, మంత్ర పాలెం కాలనీ వాస్తవ్యులు,పలు పెద్దలు, ఆధ్వర్యంలో, భరత నాట్యాలతో, కచేరిలతో, ఆటపాటలతో, అంగరంగ వైభవంగా, శివపార్వతుల పుత్రుడు శ్రీ శ్రీ శ్రీ విఘ్నేశ్వరున్నికి ఘనంగా పూజలు చేసి ఘనంగా శ్రీశ్రీశ్రీ గణనాధుని నిమజ్జనం పూర్తి చేశారు.

## వైయస్సార్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి ఎంపీటీసీ సైదాబీ వలి



ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

మండలం మీటింగ్లో ఎంపీటీసీ సైదాబీ వలి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీడీవో వైఎస్సార్ కాలనీలో నీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది మరియు వైఎస్ఆర్ కాలనీలో 40 వేల కుటుంబాలు ఉన్నాయి 20000 ఓటింగ్ ఉన్న వైఎస్ఆర్ కాలనీలో స్మశాన వాటిక లేదు హిందూ ముస్లిం క్రిస్టియన్ల స్మశాన వాటిక కు స్థలం కేటాయించాలని ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు ఎంపీటీసీ సైదాబీ వలి జరిగింది మరి 8000 వేల గడప ఉన్న ఈ వైఎస్ఆర్ కాలనీలో 272 బ్లాక్లు ఉన్న కాలనీకి ఇళ్ళ పట్టాలు 30%శాతం మాత్రమే ఇళ్లపట్టాలు ఉన్నాయి 70% మందికి ఇళ్ల పట్టాలు పట్టాలు లేవు అవి కూడా వెంటనే ఇవ్వాలని కోరుతూ ఎంపీడీవో మాట్లాడటం జరిగింది ప్రభుత్వం విడుదల చేసే సదరం స్లాట్ కూడా ఉదయం 6:00ఎమ్ గంటలకి స్లాట్స్ ఓపెన్ అవుతున్నాయి సచివాలయాలు 10:00 ఎమ్ సచివాలయాలు తెరిచేలోపే స్లాట్స్ అయిపోతున్నాయని చెప్తున్నారు ఇది కూడా వికలాంగుల పరిస్థితి చాలా దారుణంగా ఉందని ఎంపీడీవో తెలియ పరచడమైనది

## రైతు పోరు ధర్నాలో వైసిపి నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు మాజీమంత్రి జోగి రమేష్ యొక్క ఆధ్వర్యంలో రైతు పోరు ధర్నాకి వైఎస్ఆర్ కాలనీ, మరియు మైలవరం నియోజకవర్గ చుట్టుపక్కల నుంచి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది భారీ ఎత్తున ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవఎంపీటీసీ సైదాబీ వలి ఎంపీటీసీ కల్పనా , మరియు మండల పార్టీ అధ్యక్షులు రవి కిషోర్ ,రంగారావు , షేక్ ఆదాం షరీఫ్ విజయవాడ రూరల్ మండలం సోషల్ మీడియా ఇంచార్జ్ , రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మారపాక రాంబాబు వైయస్సార్ కాలనీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు షేక్ షమీనా .నక్క ప్రభుదాస్,టి యల్ రాజు వాలంటరీ విభాగ అధ్యక్షుడు , కో ఆప్షన్ సభ్యులు అల్తాఫ్ రామ్మోహన్ సీనియర్ నాయకులు సింహాచలం నాయకులుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సైదాబీ వలీ మాట్లాడుతూ రైతులకు ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని వ్యతిరేకిస్తూ జోగి రమేష్ చేతుల మీదుగా మహాత్మా గాంధీ వినతిపత్రం మహాత్మా గాంధీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది...




## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పనుల్లో భాగంగా 41 వ డివిజన్ పరిధిలోని దర్గా ప్లాట్లు, బేతపూడి అరుణ కుమారి వీధి, బాజీ బాబా మందిరం రోడ్డు తదితర ప్రాంతాల్లో కచ్చా రోడ్లు , సీ సీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే సుజనా చౌదరి శంకుస్థాపనలు చేశారు.సుమారు రూ 1 కోటి 32 లక్షల నిధులతో చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధింత అధికారులకు సూచించారు. డివిజన్ కు నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే సుజనా కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. చందాలకు, దందాలకు పశ్చిమ నియోజకవర్గంలో తావు లేదని ఉద్ఘాటించారు. కొంతమంది పండుగల పేరుతో , ఉత్సవాల పేరుతో చందాలు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. చందాలు సేకరించే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా చందాలు డిమాండ్ చేసినా, దురుసుగా ప్రవర్తించినా ఎన్డీఏ కార్యాలయం దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సుజనా కోరారు..

ఈ కార్యక్రమంలో ఈ ఈ జే శ్రీనివాస్, ఎ ఈ జాస్మిన్, డీ ఈ పురుషోత్తంఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ , కార్పోరేటర్ మహ్మద్ ఇర్ఫాన్,కూటమి నేతలు యేదుపాటి రామయ్య, పత్తి నాగేశ్వరరావు, కురాకుల సురేష్, పైలా సురేష్, అవ్వారు బుల్లబ్బాయి, మంగళపురి మహేష్, ఏలూరి సాయి శరత్,పచ్చిపులుసు శివప్రసాద్ సుజనా మిత్రా కోఆర్డినేటర్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## రైతు వ్యతిరేక ప్రభుత్వమిది-రైతన్నను బాధించిన పాలకులు బాగుపడరు

### వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు వెల్లడి

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం రైతాంగానికి అత్యంత ప్రధాన ఎరువుల్లో ఒకటయిన యూరియా కొరతతో రాష్ట్రంలోని రైతులు.సతమతమవుతున్నారని, అన్నదాతల ఆందోళనను ఈ ప్రభుత్వం పట్టించుకోకుండా మొద్దు నిద్రతో ఉందని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్,మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు,కె.పి.నాగార్జున రెడ్డి అన్నారు..మార్కాపురం డివిజన్ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ పై నిరసనగా మార్కాపురం పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.ముందుగా గడియార స్తంబం సెంటర్ నందు ఉన్న వైయస్సార్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళు లర్పించి అనంతరం కోర్ట్ సెంటర్ నందు ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళు లర్పించి అక్కడి నుంచి ర్యాలీగాసబ్కలెక్టర్కార్యాలయంకు చేరుకొని వైఎస్సార్సీపీ శ్రేణులు,రైతులు తరలిరాగార్యాలీనికొనసాగించారు.లిఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల విషయంలో నిరంకుశంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.లియూరియా కొరతను,రైతులబాధలను సమస్యలను.పరిష్కరించకుండా,సమస్య లేదని అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రి,మంత్రులకు రివాజుగా మారిందన్నారు. ఇకనైనా సమస్యను పరిష్కరించకపోతే పోరాటం ఉధృతంచేస్తామనిహెచ్చరించారు.లిఅనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ కు వినతిపత్రం సమర్పించారు.

## సేంద్రియ ఎరువులు వినియోగించండి

ప్రజా భూమి,రామచంద్రాపురం



సేంద్రియ ఎరువులు వినియోగం వలన భూసారం పెరగడమే కాకుండా పంటలు దిగుబడి నాణ్యత మెరుగుపడుతుందని వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఏ రామకృష్ణ అన్నారు. మంగళవారం రామచంద్రపురం మండలంలోని పి.వి.పురం, సంజీవరాయపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది, భూ రక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ రకాల పంటలను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రైతులు రసాయనక ఎరువులను అధికంగా వాడడం వల్ల వరిలో తెగుళు పెరిగి దిగుబడులు తగ్గిపోతున్నాయని తెలిపారు. రసాయన ఎరువులకు బదులుగా జీవ ఎరువులు, జీవామృతం, పచ్చిరొట్టె పంటలు వేసుకోవాలని, వేరుశనగ, మామిడి పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణ చర్యలు పాటించాల్సిన పద్ధతులపై రైతులకు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మమత, రైతు సేవా కేంద్రం విహెచ్ఎ జాహ్నవి, వ్యవసాయ అధికారులు సౌందర్య, మాధవి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## కామాకుల భావన అనే అమ్మాయి పై అత్యాచారం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

### పీ డీ ఎస్ యు (విజృంభణ) డిమాండ్

ప్రజా భూమి,గోకవరం

తూర్పుగోదావరి జిల్లా గోకవరం బంగాలిపేటలో కామాకుల భావన అనే 16 సంవత్సరాల బాలికను గోకవరం గ్రామానికి చెందిన మాగాపూ గాంధీ, అలాగే గోకవరం మండలం టిడిపి ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అయిన గునుపే భరత్ అన్నగారి కొడుకు గునుపే కిరణ్ కలిసి భావన ను ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి నిన్న ఉదయం 11 గంటలకు తీసుకెళ్లి అతికిరాతంగా కొరికి, శరీరాన్ని కోసి, మంచానికి కట్టి అత్యాచారం చేశారు.ఈ విషయంపై గోకవరంలో మంగళవారం నాడు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు విజృంభణ) ఆధ్వర్యంలో కృష్ణుని పాలెం రోడ్డులో అత్యాచారం చేసిన దుర్మార్గులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డీ ఎస్ యు విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కే సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా గాని, ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన గాని అమ్మాయిలపై అత్యాచారాలు ఆగడం లేదని ,ఇది కేవలం ప్రభుత్వ వైఫల్యమే అని ఆయనే విమర్శించారు. అధికారం చేతిలో ఉందనే అహంతో,మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరులే అనే




గర్వంతో అధికార పార్టీకి చెందిన ఈ దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.కేసు పెట్టి 24 గంటలు గడుస్తున్న గాని, ఆ అమ్మాయి రాజమహేంద్రవరం గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గాని వాళ్ళని ఇంకా వెతకడంలో, అరెస్టు చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు.తక్షణమే పోలీసులు ,డిఎస్పి,అలాగే కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధి అయిన జ్యోతుల నెహ్రూ స్పందించి అమ్మాయి, అమ్మాయి తల్లిదండ్రులనుగాని బెదిరింపులు చేయకుండా, వాళ్లకి రక్షణ కల్పించాలని, తక్షణమే వారిపై చర్యలు తీసుకునేలాగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా మహిళలు, విద్యార్థినులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. కామాకుల భావనకు న్యాయం జరగకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కును అందజేసిన బాలినేని ప్రణీత్ రెడ్డి, ఇమ్మడి కాశీనాథ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణం నందు ఇటీవల ప్రమాదవశాత్తు .మరణించిన జనసేన క్రియాశీలక సభ్యులు ఐతా గురునాథం. కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ తరుపున జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి గతనయులు బాలినేని ప్రణీత్ రెడ్డి మరియు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ చేతుల మీదుగా 5 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేయడం జరిగింది. అలాగే ఇమ్మడి కాశీనాథ్ గజనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ పంపించిన సందేశాన్ని ఐతా గురునాథం కుటుంబ సభ్యులకు చదివి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జడా బాల నాగేంద్ర , రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, సంతనూతలపాడు ఇంచార్జ్ కందుకూరి బాబు, గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జ్ సాయి బాబు, దర్శి నియోజకవర్గ నాయకులు పాపారావు, అద్దంకి నియోజకవర్గ నాయకులు గోరంట్ల సాయి, మార్కాపురం నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు

## పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరలో తుడా ప్లాట్స్..

### తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి, తిరుపతి



రేణిగుంట తిరుపతి హైవే పద్మావతి నగర్ లోని సూరప్పకసం తుడా లేఅవుట్ లోని తుడా స్థలాలను ఈ వేలం ద్వారా విక్రయిస్తున్నారు. ఈనెల 4న ప్రారంభమైన ఈ వేలం 17వ తేదీతో ముగియనున్నది. 277 ప్లాట్లు అమ్మకానికి ఉంచారు. ఈ వేలం ప్రక్రియను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చదరపు గజం 14 వేల రూపాయలు నిర్ణయించడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుడా చైర్మెన్ కోరారు.

## రసాయన ఎరువులు వాడకం తగ్గిందాం

### ద్రవ రూపంలో ఉన్న నానో యూరియాను వాడకం పెంచాలి మండల వ్యవసాయ అధికారి బుజ్జి భాయ్ వెల్లడి




ప్రజా భూమి మార్కాపురం

మార్కాపురం రసాయన ఎరువుల వాడకం తగ్గిద్దాం– నానోఎరువులను అలవాటు చేసుకుందాం మరియు నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని విస్తృత స్థాయి అవగాహన సదస్సులుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – వ్యవసాయ శాఖ, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మార్కాపురం మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాల పరిధిలో ఈ రోజు రసాయన ఎరువులు వాడకం మరియు నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని మొదలగు అంశాలపై సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ మరియు మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయ్ అధ్యక్షతన మూడు జట్లుగా మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులకు విస్తృత స్థాయి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా ఏడిఏ బాలాజీ నాయక్ గారు మాట్లాడుతూ యూరియా మన రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉందని కావలసిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదించి తీసుకోవాలని అదే విధంగా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని ఇతర పంటలు సాగు చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి బుజ్జిబాయి మాట్లాడుతూ అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడాలని విచక్షణా రహితంగా ఎరువులు వాడరాదు అని రైతులకు తెలిపారు. అదే విధంగా రైతులు భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి మాత్రమే ఎరువులను వాడాలని, ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా వాడకం పెంచాలని ఎరువులకు పెట్టే తగ్గిస్తూ నిఖర ఆదాయాన్ని పెంచుకోవాలని, అధికంగా ఎరువులను వాడటం వలన సారవంతమైన భూమి సాగుకు పనికి రాకుండా మరియు పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ రైతులకు తలకు మించిన భారంగా అవుతుందని రైతులకు వివరించారు.రైతులు ఎవరు కూడా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని వాటికి బదులుగా ఇతర పంటలు సాగు చేసుకునేలా అవగాహన కల్పించారు. రైతులకు కావలసిన ఎరువులు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని వాటి గురించి ఆందోళన చెందనవసరం లేదని వివరించారు.ఈ కార్యక్రమంలో ఐటీసీ టొబాకో తరపున అశోక్ , ఏడిఏ బాలాజీ నాయక్ , మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయ్ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు, పశుసంవర్ధక డాక్టర్ గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,రైతులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం , 10 సెప్టెంబర్, 2025

# ఎరువుల వినియోగంపై రైతులకు విస్తృతంగా అవగాహన కలిగించాలి

## ఎరువుల సరఫరా, పంపిణీలపై అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

మోతాదుకు మించి ఎరువుల వినియోగం వలన కలిగే అనర్థాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వ్యవసాయాధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎరువుల సరఫరా, పంపిణీలపై మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఎరువులకు ఎటువంటి కొరతా లేదని, రైతుల అవసరాలకు సరిపడా ఉన్నాయని, జిల్లాలో ఏ పంటకు ఏ రకమైన ఎరువులు ఏ మోతాదులో ఏ విధంగా ఎరువులు వినియోగించాలనే అంశంపై రైతు సేవా కేంద్రాలలో రైతులకు అవగాహన కలిగించాలని, ఈ అంశంపై ముద్రించిన వాల్ పోస్టర్లు, కరపత్రాల ద్వారా రైతులకు తెలియజేయాలని, సొసైటీలలో, రైతు సేవ కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిదంగా నానో ఎరువుల వినియోగంపై కూడా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలోని అగ్రికల్చర్ అసిస్టెంట్లు అందరూ యాప్ ని డౌన్లోడ్ చేసుకుని రైతు సేవ కేంద్రాల పరిధిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల వివరాలను అప్లోడ్ చేయాలన్నారు.ఎరువుల పంపిణీలో ఎదురయ్యే ఆన్లైన్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలోని సొసైటీల కార్యదర్శులతో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ వ్యవసాయాధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా, జిల్లా సహకార అధికారి ఆరిమిల్లి శ్రీనివాస్, మార్కెఫెడ్ జిల్లా మేనేజర్ సిహెచ్. ప్రసాద్ గుప్త,మండల వ్యవసాయ శాఖాధికారులు పాల్గొన్నారు.

## ఎరువుల బ్లాక్ మార్కెట్ పై “అన్నదాత పోరు”



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

ఏలూరు జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సమస్యలు, యూరియా, ఎరువుల కొరతపై రైతన్నలకు బాసటగా ఏలూరు లో ఫైర్ స్టేషన్ దగ్గర నుండి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి నాయకులు, కార్యకర్తలు రైతన్నలతో కలిసి ర్యాలీగా కలెక్టరేట్కు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత గల కూటమి ప్రభుత్వం రైతుల బాధలను, కష్టాలను పట్టించుకోవడం లేదని చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎరువులు,యూరియా కరువయ్యాయని రైతులకు కనీసం మద్దతు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు.డిమాండ్కు తగిన యూరియాను ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా పంపిణీ చేయకుండా, ప్రైవేటు మార్కెట్కు పంపించడం వల్ల అది బ్లాక్ మార్కెట్కు చేరింది. యూరియా దొరక్క రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే, సమస్య పరిష్కారంపై ఏ మాత్రం దృష్టి పెట్టడం లేదని కూటమి ప్రభుత్వం అని అన్నారు.డిమాండ్కు తగిన యూరియాను కేంద్రం నుంచి రప్పించడంలో విఫలమైన టీడీపీ కూటమి ప్రభుత్వం, ఆ సమస్యను లేవనెత్తే రైతుల గొంతు నొక్కాలని చూస్తోంది.జగనన్న ప్రభుత్వంలో సకాలంలో రైతులకు రైతు భరోసా అందించే వారిని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక తొలి ఏడాదికి ఎగనామం పెట్టారన్నారు.కూటమి ప్రభుత్వ వైఫల్యం రైతులు పాలిట శాపంగా మారిందన్నారు.రైతు సమస్యలను పరిష్కరించి, ఆదుకోవాలని కోరుతూ ఏలూరు ఆర్ డి ఓ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు,దెందులూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి,ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ మామిడిపల్లి జయప్రకాష్ తో కలిసి వినతిపత్రం అందించడం జరిగింది.

## సురవరం జీవితం నేటి యువతకు ఆదర్శం



ప్రజాభూమి, కామవరపుకోట

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఇటీవల మృతిచెందిన సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు టీవీఎస్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సిపిఐ కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రసంగిస్తూ సురవరం సుధాకర్ రెడ్డి జీవితం నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ఉద్యమాలతో ప్రజలను చైతన్యం చేశారని కొనియాడారు. ఆయన జీవితం పూర్తిగా త్యాగాలతో ముడిపడి ఉన్నదని.. వారి భౌతిక దేహాన్ని వైద్య విద్యార్థుల విద్యార్థుల నిమిత్తం దానం చేయడం, ఆయన సతీమణి విజయలక్ష్మి వారి వంశపారంపర్య ఆస్తిని సైతం యువత, విద్యార్థులకు ఉపయోగించేలా ఇవ్వడం... వారిని చూసి నేటితరం నాయకత్వం నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సాయిన రాఘవమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ సాయిన కనకరాజు, బి ఎన్ సాగర్, రామలక్ష్మి, కంకిపాటి యేసుపాదం, ప్రముఖ బుర్రకథ కళాకారుడు ప్రజానాట్యమండలి జిల్లా గౌరవాధ్యక్షులు సబ్బి కనకారావు, బుర్రకథ కళాకారుడు వీరమల్ల సత్యనారాయణ, రైతు వెంకటేశ్వరరావు, ఇబ్రహీం వందన సమర్పణతో ముగింపు చేశారు.

## కల్తీ మద్యం అమ్మకాలు జరగడంలేదు

### ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శ్రీను బాబు



ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎటువంటి కల్తీ మద్యం అమ్మకాలు జరగడంలేదని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శ్రీను బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు ఇటీవల ఆగస్టు నెలలో జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామంలో రెండు వందల పంతొమ్మిది మద్యం సీసాల తో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి వారిని రిమాండ్ పంపించామని తదుపరి విచారణలో సదరు మద్యం సీసాల కు మూతలను సప్లై చేసిన విజయవాడకు చెందిన మరొక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించామని మరియు వారిని పోలీస్ కస్టడీలో విచారించినామని సదరు కేసులో పట్టుబడిన మద్యంలో ఎటువంటి వేరే రసాయనిక పదార్థాలు కలుపబడలేదని సీసాలోని కొంత నీటితో మాత్రమే నింపినారని కాకినాడ గవర్నమెంట్ రీజనల్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ లాబరేటరీ వారు నివేదిక అందించినారని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు మరియు జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో నిరంతరం దాడులు జరుపుతున్నామని ఈ సంవత్సరం ఆగస్టు వరకు నాటు సారాయి కేసులు ఇరవై తొమ్మిది బెల్లం ఊట కేసులు పన్నెండు అనధికార మద్యం అమ్మకాలు కేసులు నలభైరెండు సుంకం చెల్లించని మద్యం అనగా ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొని వచ్చే మద్యం కేసులు ఇరవై ఇతరత్రా కేసులు పద్నాలుగు మొత్తం నూట పదిహేడు కేసులు నమోదు చేశామని నూట పదమూడు మంది వ్యక్తులను అరెస్టు చేసినామని నాలుగు వాహనాలను సీజ్ చేసినామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె శ్రీనుబాబు తెలియజేశారు ఎక్సైజ్ నేరాలకు సంబంధించిన సమాచారం అందించినట్లయితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని నిరంతరం సర్కిల్ పరిధిలో నిఘా ఉంచి దాడులు నిర్వహిస్తున్నామని ఇన్స్పెక్టర్ తెలియజేశారు

## ఆత్మహత్య రహిత సమాజం కోసం..ప్రతిజ్ఞ చేద్దాం.

ప్రజాభూమి, పులివెందుల

ఆత్మహత్య రహిత సమాజం కోసం కృషి చేయాలని స్థానిక ఉర్దూ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి సనావుల్లా విద్యార్థు లతో ప్రతిజ్ఞ చేయించారు.జీవితంలో ఎదురయ్యే కష్టాలు, నష్టాలు, అపజయాలు, అవమానాలు, అపనిందలు, అవహేళనలు ఆటంకాలకు అదరక, బెదరక, ధైర్యంగా అధిగమించేందుకు ప్రయత్నిస్తా నని, మార్కులు, ర్యాంకులు, గ్రేడ్లను పట్టించుకోన ని, జీవితంలో రాణించాలంటే చదువు ఒక్కటే మార్గం కాదని, గొప్ప విజయాలు సాధించడానికి మరెన్నో మార్గాలు, అవకాశాలున్నాయని, నేను పూర్తిగా విశ్వసిస్తూ... నా విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నన్ను ఎంతగానో ప్రేమించే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితుల ఆశలను వమ్ముచేయనని, జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు ఓ పరిష్కారం వుందని నమ్ముతూ పిరికిపందలా సమస్యలకు బెదిరిపోయి మూర?ంగా ఆత్మహత్యకు పాల్పడనని,సమస్యలను, శాస్త్రీయం గా విశ్లేషించి పరిష్కారాన్ని కనుగొంటానని... ఏ సమస్యకైనా ‘ఆత్మహత్య పరిష్కారం కాదని’ ఇలాంటి మూర?పు ఆలోచనలు చేయనని నా తోటి వారిని కూడా చైతన్యపరుస్తానని, ఆత్మహత్య రహిత సమాజం కోసం నా వంతు కృషిచేస్తానని ప్రమాణం చేయించారు.

## జీలుగుమిల్లి మండలంలో భూముల కోసం అన్వేషణ

### స్పెషల్ డిప్యూటీ కలెక్టర్- చంద్రశేఖర్



ప్రజాభూమి, జీలుగుమిల్లి

ఏజెన్సీ ప్రాంతంలో నిర్వాసితుల కోసం జీలుగుమిల్లి మండలంలో భూముల కోసం అన్వేషిస్తున్నట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చింతూరు చంద్రశేఖర్ చెప్పారు. స్వర్ణ వారి గూడెం పంచాయతీలోని పాములు వారి గూడెం, కమ్మ గూడెం, దిబ్బగూడెం పంచాయతీలోని పలు గ్రామాలలో రైతుల నుండి భూమిని తీసుకోవడం కోసం భూములను అన్వేషిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా ప్యాకేజీ తో పాటు మెరుగైన రేటు ఇవ్వడానికి అనుకూలంగా ఉందని అని చెప్పారు. మండలంలో మరో రెండు వేల ఎకరాల కోసం బృందాలు తిరుగుతున్నాయని ఆయన చెప్పారు. గిరిజనేతరులు ఎవరైనా తమ భూములు ఇవ్వడానికి ముందుకు వస్తే భూములు పరిశీలించి, సర్వే నిర్వహించి అవార్డు ప్రకటిస్తామని చెప్పారు. ఇప్పటికే మండలంలో 40 ఎకరాలు రైతులు ముందుకొచ్చి ఇచ్చారని చెప్పారు. ఫల సాయం చే భూములైన, నిరుపయోగంగా ఉన్న భూములైన, రైతులు సాగు చేసుకుంటున్నా భూములైన తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుత ప్యాకేజీ ఆశాజనకంగా ఉందని సద్వినియోగం చేసుకోవాలని అని చెప్పారు. మధ్యవర్తుల ద్వారా కాకుండా నేరుగానే రెవెన్యూ సిబ్బందితో చెప్పి సంప్రదించాలని ఆయన కోరారు. స్థానిక రైతులు వీఆర్వోలకు సమాచారం ఇచ్చినట్లయితే తక్షణమే తమ బృందం పరిశీలన చేస్తుందని చెప్పారు. ఏజెన్సీలో మరో అవకాశం రాకపోవచ్చునని ప్రస్తుతం ఉన్న అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. ఈయన వెంట తోట వీరస్వామి స్పెషల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఏలూరు,సిహెచ్ వెంకటరమణ ఏలూరు సర్వేయర్, కే రాంబాబు వీఆర్వో, చంద్రశేఖర్ వీఆర్ఏలు ఉన్నారు.

## పెండింగ్ డిఏ బకాయిలను తక్షణమే చెల్లించాలి

### యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ యం వి రాజశేఖర్.భారీ ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చూడతాం.



పోదూరు ప్రజాభూమి ప్రతినిధి

ఆర్థిక,విద్యారంగ సమస్యలపై మంగళవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో రణభేరి పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం వి.రాజశేఖర్ మాట్లాడుతూ సిపిఎస్,12వ పిఆర్సి నియమకం పెండింగ్ డిఏ బకాయిలను తక్షణమే చెల్లించాలని అలాగే ఫీయఫ్, ఏపీజీఎల్ఐ తదితర పెన్షన్స్ బెనిఫిట్స్ సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు.ఇంకా ఆయన మాట్లాడుతూ మెమో 57 అమలు చేసి 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలని కోరారు. విద్యారంగ సమస్యలు నేటి ప్రభుత్వం అనేక యాత్ర ద్వారా బోధనకు సంబంధం లేని పనులను ఉపాధ్యాయులుతో చేయిస్తున్నారని ఇలాంటి పద్ధతి వల్ల విద్యాశక్తి బోధన ప్రక్రియ గా కాక ఉపాధ్యాయులు ఆన్లైన్ అప్లోడ్ కార్యక్రమంగా మారిందని ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.విద్యారంగా ఆర్థికరంగా అపరిష్కృత సమస్యలపై ఈ నెల 15వ తారీకు నుండి 19వ తారీఖు వరకు నాయకత్వ పర్యటన చేసి భారీ ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని పేర్కొన్నారు.తదుపరి సెప్టెంబర్ 25వ తారీకున వేలాది మంది ఉపాధ్యాయులతో బహిరంగ సభ ఏర్పాటు చేయడం ద్వారా ఈ సమస్యలను పరిష్కారం చేసే దిశగా రణభేరి మోగిస్తామని పిలుపునిచ్చారు.కాబట్టి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు ప్రభుత్వంపై పోరాటం చేసే ఈ ఉద్యమానికి తరలి రావాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు డి క్షేమమూర్తి, జడ్పీహెచ్ఎస్ గుమ్ములూరు ప్రధానోపాధ్యాయురాలు కె.బేబీవిజయలక్ష్మి, యుటిఎఫ్ నాయకులు కె నాగేశ్వరరావు,కె రామ్మోహనరావు,సిహెచ్ నాగలక్ష్మి, ఎంపీ రావు, ఎంవి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మహిళల భద్రత న్యాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : పిజెడి బి సుజాతరాణి



పోదూరు ప్రజాభూమి ప్రతినిధి

పాలకొల్లు ప్రాజెక్టు పోదూరు మండలంలో మిషన్ శక్తి న్యూ సంకల్పం 12 రోజులు జరిగే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పీజేడి బి సుజాతారాణి మంగళవారం కిషోరి బాలికలకు, మహిళలకు, గర్భవతులకు,బాలింతలకు ఆరోగ్యం సాధికారత సంక్షేమం వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి గ్రామాల్లో నివసించే మహిళలు పాల్గొని లింగ వివక్షత, లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం,కార్యాలయాల్లో మహిళల భద్రత, న్యాయ చట్టాలపై అవగాహన, ఉన్నత విద్యా వృత్తిపరమైన శిక్షణ నైపుణ్య అభివృద్ధి ద్వారా మహిళ సాధికారత, ముఖ్యంగా ఫోక్సో చట్టాలపై అవగాహన అనుసరణ, కలిగి ఉండాలని పిజేపీ సుజాత రాణి కోరారు. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలలో ప్రతిభ కనబరుస్తున్న బాలికలు మహిళలను ప్రోత్సహించాలని తెలియజేశారు.12 రోజులపాటు జరిగే ఈ అద్భుతమైన కార్యక్రమాలలో నేటి రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అవగాహన సమావేశాలు, బాలసభలు, ర్యాలీలు డ్రైవ్లు, సామర్థ్యవృద్ధి సమావేశాలు వర్క్ షాపులు సైన్స్ ఎగ్జిబిషన్ అనుభవ పర్యటన గురించి తెలుసుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెట్టుబత్తుల సువర్ణ రాజు,సిడిపిఓ ఎం ఉమా, ఏసిడిపి నాగరత్నం,మాజీ సర్పంచ్ రుద్రరాజు సుజాత, ఐసిడిఎస్ సూపర్వైజర్ కె మోహనరాణి, అంగనవాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరు కార్యక్రమంలో వైసీపీ నేతలు హాట్ కామెంట్స్



ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

అన్నదాత పోరు బాట కార్యక్రమంలో వైసీపీ నేతల కామెంట్స్ సీఎం చంద్రబాబు వరి పంట పండించక్కర్లేదు అని చెప్పడం దేనికి సంకేతం అంటూ ఏలూరు పార్లమెంట్ ఇంచార్జి కారుమూరి సునీల్ సినిమా టికెట్ల ధరలను పెంచుకుంటారు కానీ రైతుల పంటకు మద్దతు పెంచరు రైతులకు యూరియా ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం ఇబ్బంది పాలు చేయాలని చూస్తుంది అన్నదాత వెంట వైసీపీ పార్టీ అండగా ఉంటుంది కూటమి ప్రభుత్వంలో దోచుకొని దాచుకోవడం ఎక్కువ అవుతుంది చంద్రబాబుని నడిపించే షాడో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మచిలీపట్నం పార్లమెంటు పరిశీలకులు జట్టి గురునాథరావు యూరియా పై వైసీపీ పోరాడుతుంటే రాత్రికి రాత్రి తప్పించారు రప్పించారు తల్లికి వందనంపై ఆందోళన చేస్తే హుటాహుటిన పథకాన్ని అమలుపరిచారు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను మరిచిపోతే వాటిపై జగన్ పోరాడితేనే పథకాలు ప్రజలకు అందాయి వైయస్ జగన్ ప్రతిపక్షంలో ఉంటూ ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయిస్తున్నారు వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ కావాలని ప్రజలు కోరుతున్నారు రైతులు ఉద్యమిస్తే ఏ పార్టీ నిలబడదు పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కూటమి ప్రభుత్వంలో రైతులు రోడ్డెక్కితే ప్రభుత్వానికి సిగ్గుచేటు రైతులకు అవసరమైన యూరియాని అందించలేక ప్రభుత్వం చేతులెత్తేసింది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు చేసినది శూన్యం చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ విజయరాజు పరిపాలన గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం పరిపాటిగా మారింది రైతు కంట కన్నీరు పెట్టించిన ఏ ప్రభుత్వమైనా కూలిపోక తప్పదు

## అన్నదాత పోరు కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

**గణపతి బప్పా మోరియా రైతులకు ఇవ్వాలయ్యా యూరియా అంటూ నినాదాలు చేసిన జగ్గిరెడ్డి.**

**ఈసారి కూటమి ప్రభుత్వం తోక కత్తిరించేది రైతులే.**



ప్రజాభూమి, కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు జరిగిన అన్నదాత పోరు కార్యక్రమంలో రైతులు, కార్యకర్తలు నాయకులు పోటెత్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జిన్నూరి బాబి, గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, మాజీ ఎంపీ చింతా అనురాధ, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు తాటి శివకుమార్ పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమం రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం నుండి మొదలయ్యి ర్యాలీగా బయలుదేరి కొత్తపేట మాజీ అముడా చైర్మన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి డేవిడ్ రాజు ఇంటి వద్ద నుండి నడుచుకుంటూ కొత్తపేట రెవెన్యూ డివిజన్ ఆర్డిఓ కార్యాలయం దగ్గరకు వెళ్లారు. జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శాంతియుత ర్యాలీకి పోలీసులు అడుగడుగునా ఆంక్షలు విధిస్తూ రైతులు కార్యకర్తలను ఎక్కడికక్కడ నిలువరించే ప్రయత్నం చేశారు. నిలువరించే ప్రయత్నంలో జగ్గిరెడ్డి రోడ్డుమీద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డిఓ కి రాష్ట్ర, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో యూరియా అలాగే కోకో, అరటి రైతులు పడుతున్న కష్టాలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం జగ్గిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ రైతులకు యూరియా అందకుండా కూటమి ప్రభుత్వం దళారులతో చేతులు కలిపి సుమారు 200 నుంచి 300 కోట్ల స్కామ్ చేశారని, గాడ నిద్రలో ఉన్నటువంటి వ్యవసాయ శాఖమాత్యులు అచ్చం నాయుడు నిద్రలేవాలని, ఆరు లక్షల అవసరమైతే మేము 9 లక్షల టన్నులు తెచ్చామన్న చంద్రబాబు నాయుడు తెచ్చిన మొత్తం యూరియా ఎక్కడికి పోయిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి మేము ప్రశ్నిస్తున్నాం అన్నారు. ఈరోజు రైతుల పక్షాన జగన్మోహన్ రెడ్డి పోరాటం చేస్తున్నారని, ఇక స్థానికంగా ఉన్న నాయకులు బండారు సత్యానందరావు మాట్లాడుతూ రైతులకు ఎక్కడా యూరియా కొరత లేదు అందరికీ యూరియా మేమిస్తున్నామని చెప్తున్నారని, అయ్యా బండారు సత్యనందరావు మొద్దు నిద్ర పోతున్నారా, ఆయన బహుశా పొరపాటు పడి ఉంటారు ఇక్కడ యూరియా అందుబాటులో లేదు మద్యం ఏరులై పారుతుంది అని ఆయన అన్నారు. మీరు ఇలాంటి రైతు వ్యతిరేక కార్యక్రమం చెస్తున్నారు కాబట్టే మొన్న నా నియోజకవర్గంలోనే పశువులు ఎగిరి తన్నాయన్నారు. ఈ సందర్భంగా గణపతి బప్పా మోరియా రైతులకు ఇవ్వాలయ్యా యూరియా అంటూ జగ్గిరెడ్డి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, జిల్లా, నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్ల సమస్యలపై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను కలిసిన ఆర్ సి డి ఎస్ రాష్ట్ర కమిటీ



ప్రజాభూమి, పులివెందుల

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంగళవారం రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కమిటీ నాయకులు తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైయస్ జగన్ ను మర్యాద పూర్వ కంగా కలిసి తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ రెడ్డి రైతులు పడుతున్న ఇబ్బందులు ఆయన వివరించారు. రెడ్డి విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యలు,రెడ్డి కమ్యూనిటీపై నమోదవుతున్న అక్రమ కేసులు,రైతులకు సమ యానికి రుణ మాఫీ పంట నష్ట అందలేదని ఆయనకు తెలిపారు.రెడ్డి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సక్రమంగా లభించకపోవ డం,రెడ్డి విద్యార్థులకు స్కాలర్షిప్లు, హాస్టల్ సదుపాయాల లోపం ఉందన్నారు.రెడ్డి వారసత్వ చరిత్ర, సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం నుంచి తగిన గుర్తింపు లేకపోవడంవంటి అంశాలను జగన్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే భవిష్యత్తులో రెడ్లంద రూ ఐక్యంగా ఒక దండుగా నిలిచి పోరాడుతామ న్నారు.ఈ సందర్భంగా స్పందించిన జగన్మోహన్ రెడ్డి , రెడ్డి కమ్యూనిటీకి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చని, రెడ్ల గౌరవం, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని భరోసా కల్పించా రు.ఈ కార్యక్రమంలో నేషనల్ కన్వీనర్ వల్లపురెడ్డి వెంగల్రెడ్డి,రాష్ట్ర మహిళా కోఆర్డినేటర్ పద్మప్రియ రెడ్డి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జయసింహ రెడ్డి,రాష్ట్ర ఐటీ వింగ్ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి,రీజియన్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బా రెడ్డి,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బయపరెడ్డి,పాగో జిల్లా అధ్యక్షు లు శ్రీనివాసులు రెడ్డి,రైతు విభాగ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి,పాగో జిల్లా మహిళా అధ్యక్షు రాలు లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

బుధవారం , 10 సెప్టెంబర్, 2025

## దొంగలు బాబోయ్ దొంగలు: ఏలేశ్వరం జగనన్న కాలనీలో నివాసం ఉంటున్న దొంగలు

**-ఇతర ప్రాంతాల నుండి దోచుకొచ్చిన బంగారం వెండి నగలను బస్తాలతో మోసుకొస్తున్న దొంగలు**
**- పట్టపగలే విలువైన సెల్ఫోన్లను దొంగలిస్తున్న దొంగలు**
**- తెల్లవారుజామున హుటాయిస్తున్న దొంగల ముఠాలు**






ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

మండల కేంద్రమైన ఏలేశ్వరంలోని ఊరు చివర్ల నిర్మించిన జగనన్న కాలనీలలో సుమారు 80 మంది పైగా దొంగల ముఠాలు నివాసముంటు జిల్లాలోని ఇతర ప్రాంతాల నుండి ఇతర జిల్లాల నుండి దోచుకొచ్చిన బంగారాన్ని వెండి డబ్బు మొదలగు వాటిని వారు రెంట్ కి తీసుకున్న నివాసాల పైన ఉన్న మంచినీటి ట్యాంకుల్లో వాటిని భద్రపరుచుకుంటూ ఆనుపాను పాను చూసి తెల్లవారు జామున బండ్ల పైన వారు వేసుకున్న ఆటోలలో మూటలు కట్టి హుందాగా తీసుకు వెళుతున్న దొంగల వైనం. ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు నాలుగు ఐదు కిలోమీటర్ల దూరంలోనే దొంగలు ముఠాలకు ఆసరాగా ఉన్న జగనన్న కాలనీలలోని నివాసం లేని వారి ఇండ్లను అద్దెకు తీసుకుని వాటిలో పిల్ల పాపలతో ఎవరికీ ఏ అనుమానం లేకుండా నివాసముంటున్నారు. అనంతరం వారు జిల్లా వ్యాప్తంగా ను చుట్టుపక్కల గ్రామాలలోనూ ఇతర జిల్లాలకు కూడా వెళ్లి దేవుడి గుళ్ళతో సహా బంగారం డబ్బు ఉందని గ్రహించిన ఇండ్లలో దొంగతనాలు చేసి ఆ ప్రాంతం నుండి చాకచక్యంగా తప్పించుకొని ఏలేశ్వరం పరిసర ప్రాంతాలలో నిర్మించిన జగనన్న కాలనీలలో ఇండ్లను అద్దెకి ఉంటున్నా వాటి పై ఉన్న మంచినీటి ట్యాంకులలో ఎవరికి అనుమానం లేకుండా వాటిని దాస్తున్నట్లు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు తెలిసింది. ఆయా ప్రాంతాలలో సుమారు 80 మందికి పైగానే దొంగలు ఈ ప్రాంతంలో నివాసం ఉంటూ దోచుకున్న సొమ్ములను బంగారం వెండి నగలను మూటలుగా కట్టి తెల్లవారుజామున మూడు నాలుగు గంటల ప్రాంతంలో పిల్ల పాపలతో ఎప్పటికప్పుడు వాటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తూ పబ్బం గడుపుతున్నట్లుగా స్థానికులు తెలిపిన సమాచారం మేరకు తెలిసింది. వారి దోచుకున్న బంగారంలో కిరీటాలు కూడా ఉన్నాయని వారు వెల్లడించారు. దొంగల ముఠాలకు అణువుగా ఉన్న జగనన్న కాలనీలలో ఎక్కువ మంది నివాసం ఉండకుండా ఉండటంతో ఆయా ఇండ్లు దొంగలకు స్థావరాలుగా మారాయి. జగనన్న కాలనీలలో ఆ కాలనీకి చెందిన యజమానులు కూడా తెలియకుండా ఆ ఇండ్లలో నివాసముంటున్న వారు ఎవరో తెలియకుండా ఇంటి యజమానులు నగర పంచాయతీలోని నివాసం ఉండడంతో ఆ కాలనీలన్నీ దొంగలకు ఆసరాగా మారాయని పలువురు ఆక్షేపిస్తున్నారు. ఏలేశ్వరం నగర్ పంచాయతీలో నడిబొడ్డున పోలీస్ స్టేషన్ ఉన్న పోలీసులు మాత్రం తక్కువ సంఖ్యలో ఉండటంతో ఈ ప్రాంతాలు దొంగలకు అంతర్జాతీయ దొంగల ముఠాలకు ఎంతో అనువుగా ఉన్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పోలీస్ నిఘా వర్గాలు వాటిని పరిశీలించకపోవడం అంతేగాక కొంతమంది దొంగలు దేశంలోని ఇతర ప్రాంతాలకు చెందిన భాషలో మాట్లాడడం మరి కొంతమంది దొంగలు తెలుగులోనే మాట్లాడడం స్థానికులు గమనించిన వారి పని వారిదే మా పని మాదే అన్న సందన ఉంటున్నారని తెలిసింది. గత మూడున్నర నెలలుగా ఈ ప్రాంతంలో వ్యవసాయ భూముల్లో నాట్లు వేయడానికి పశ్చిమబెంగాల్ ఒడిస్సా తదితర రాష్ట్రాలే కాక తూర్పుగోదావరి జిల్లాలోని గోకవరం మండలంలో ఉన్న కొన్ని ప్రాంతాలకు చెందిన దొంగలు ఏలేశ్వరంలోనే నివాసం ఉంటూ ఏలేశ్వరం తో పాటు పరిసర గ్రామాలలో కూడా రిక్కీలు వేస్తూ పథకం ప్రకారం దొంగతనాలు చేస్తూ ఎవరికీ ఎటువంటి అనుమానం రాకుండా ఆయా ప్రాంతాలలో నివాసముంటు రాత్రికి రాత్రే తమ దోచుకున్న నగలు డబ్బు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు స్థానికులు వెల్లడించారు. ఈ విషయంపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో పాటు నిఘా వర్గాలు కూడా డేగ కన్ను వేసి వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేసి దొంగలు ముఠాల యొక్క చర్యలను అరికట్టాలని అంతేకాకుండా పట్టణంలో యువత గంజాయి ఇతర డ్రగ్స్ లకు అలవాటు పడి వారితో కూడా చేసుకుని నేరాలు చేస్తున్నట్లు వినికిడి. ఈ పరిస్థితి నుండి ఏలేశ్వరం తో పాటుగా ఏలేశ్వరం మండలంలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలు ఇతర మండలాల ప్రజలను కూడా అప్రమత్తం చేస్తూ పోలీస్ చర్యలు చేపట్టాలని పట్టణ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వై.యస్.ఆర్.సీ.పీ “అన్నదాత పోరు ర్యాలీ



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

చంద్రబాబు కూటమి ప్రభుత్వం రైతన్నకు చేసిన మోసాలు రాష్ట్రంలో యూరియా, ఎరువుల కోసం రైతులు నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు ప్రభుత్వం మొద్దు నిద్ర నిద్రపోతుంది అని ఈ సమస్యలను రైతులతో కలిసి అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మంగళవారం అన్నదాత పోరు అనే కార్యక్రమంలో భాగంగా చింతూరు మండలం చింతూరులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చింతూరు ఐటిడిఏ ఏ పీఓ కు ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చింతూరు, కూనవరం, వి ఆర్ పురం, ఎటపాక, రంపచోడవరం మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు, జడ్పిటిసిలు ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జిల్లా బీసీ అధ్యక్షులు, ఎంపిటీసీలు, సర్పంచులు, వైస్ సర్పంచులు, వార్డు మెంబర్లు, జిల్లా అధికార ప్రతినిధి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరుపుల తమ్మయ్య బాబు జన్మదిన వేడుకల్లో రోగులకు పళ్ళు పాలు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో జనసేన నాయకుడు వరుపుల తమ్మయ్య బాబు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం లోని పలు మండలాల నుండి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య తమ్మయ్య బాబు జన్మదిన వేడుక కొలహాలంగా జరిగింది ఈ సందర్భంగా సందర్భంగా స్థానిక ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు పాలు రొట్టెలు జనసేన కార్యకర్తలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండలం జనసేన అధ్యక్షులు జే. అన్నవరం ఉపసర్పంచ్ కాలారీ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ నాయకుడు వరుపుల తమ్మయ్య బాబు తమకు సేవా గుణం నేర్పించారని ఆయన స్ఫూర్తితోనే ముందు సాగుతున్నామన్నారు. పుట్టినరోజు వేడుకలకు కొవ్వొత్తులర్పి కేకులు కట్ చేసి సంప్రదాయానికి స్వస్తి చెప్పి బలహీనం గా ఉన్న పలువురుకి సేవ చేసే కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం లోని మండలాలకు చెందిన వారితో పాటుగా ఏలేశ్వరం మండలం లోని జే అన్నవరం గ్రామానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలతో పాటు కాలారి సుబ్బారావు , తూర్పు లక్ష్మీపురం గ్రామ జనసేన అధ్యక్షులు వీరంరెడ్డి దొరబాబు, మర్రి వీడు జనసేన గ్రామ అధ్యక్షులు భవాని శంకర్,పంతం చక్రవర్తి, కట్టా పండు కోలా వీరబాబు, కునపురెడ్డి దుర్గ బాబు, నడి కట్ల వెంకన్న ,పులి రాజు, ఎం. శ్రీను, అఖిల్, పసలసూరి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రోటో కాల్ పాటించటం లేదు ( బీజేపీ )



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

నిన్న వీ. ఆర్ పురం మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన యూరియా ఎరువులు పంపిణీ కార్యక్రమంలో కనీసం స్థానిక జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి ని కానీ కూటమి నాయకులను పిలవకుండా అధికారులు ఇష్టారాజ్యంగా ప్రవర్తించారని బిజెపి నాయకులు కారం దారయ్య, ముత్యాల రాంబాబు, ఉయిక రత్తయ్య, కడుపు వెంకటరమణ, తుర్లపాటి కృష్ణార్జున రావు ఆరోపించారు. మంగళవారం విఆర్ పురంలో ఒక పత్రిక ప్రకటనలులో విడుదల చేస్తూ నాలుగు మండలాల అధికారులు వైఖరి పై కలెక్టర్ కి, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కి ఫిర్యాదు చేస్తామని బిజెపి నాయకులు తెలిపారు. ప్రభుత్వ అధికారులు అందుబాటులో లేకుండా ఒక్కరోజు ముందు రైతులకు సమాచారం లేకుండా ఎందుకు పంచుతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు కూటమి ప్రభుత్వాన్నీ అప్రతిష్ట పాలు చేయవద్దని భారతీయ జనతా పార్టీ నాయకులు తెలియజేశారు.

## విద్యార్థులు కు అవగాహన సదస్సు

ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ,అమలాపురంలో ఉన్న ది అమలాపురం కాలేజీ నందు కాలేజ్ డైరెక్టర్ కిరణ్ కుమార్ సమక్షంలో మరియు అంబేద్కర్ కోనసీమ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జి విజయశ్రీ మేడం ఆధ్వర్యంలో సఖి వన్ స్టెప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అంబికా దేవి, పారా లీగల్ గంగాభవాని, పారామెడికల్ స్వప్న ,కౌన్సిలర్ భవాని ,కేస్ వర్కర్ అరుణ, అందరూ కలిసి మిషన్స్ శక్తి లో నీ పది రోజుల సంకల్పం ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన సదస్సును మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులకు ప్రస్తుత సమాజం పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు గోల్స్ పెట్టుకుని దానిని సాధించుటకు సరైన ప్రణాళిక వేసుకొని ఉన్నత ఉన్నత గమ్యాలకు చేరుకోవాలని చెబుతూ అదేవిధంగా అనేకమంది యువతి యువకులు వ్యక్తిగతంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని మరియు వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించే సేవల గురించి మరియు వివాహానికి ముందు కౌన్సిలింగ్ ప్రీ మ్యారిటల్ కౌన్సిలింగ్ పై అవగాహన కలిగించడం జరిగింది.



## వరదల సమయంలో వైసిపి ఎంత గొప్ప సహాయక చర్యలు చేసిందో అందరికీ తెలుసు



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

సోమవారం ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే మండల పర్యటన సందర్భంగా, వరదల సమయంలో కూటమి ప్రభుత్వం సహాయక చర్యలు అందించటంలో విఫలం అయ్యిందని పేర్కొన్నారు, అసలు గత ప్రభుత్వ హయాంలో ఎంత దారుణంగా వరదలు వచ్చాయో వైసిపి ప్రభుత్వం ఎంత గొప్ప సహాయక చర్యలు చేసిందో అందరికీ తెలుసు అని మండల తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల నాయకులు ఎద్దేవా చేశారు. రేఖపల్లి టీడీపీ పార్టీ కార్యాలయం వద్ద మండల కూటమి నాయకుల అత్యవసర సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ మా ప్రభుత్వం అమలుపరుస్తున్న సూపర్ సిక్స్ పథకం అమలు జరగడం లేదని ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే విమర్శిస్తున్నారని, మీ వైసీపీ కార్యకర్తల బ్యాంకు ఎకౌంట్లో ఒకసారి చెక్ చేసుకుని చూడాలని అన్నారు. ఇప్పటికే యూరియా విఆర్ పురం మండలంలో 32 టన్నులు వచ్చింది దానిని రైతులకు అందజేయడం జరిగిందని, వచ్చే వారంలో మరో 40 టన్నులు వస్తుంది ఇది పనిచేసే ప్రభుత్వమే కానీ రోడ్డు షోలు చేసుకుంటూ జనాల్ని మభ్యపెట్టేది కాదు అని అన్నారు. పోలవరం నిర్వాసితులకు రైతులకు గత ప్రభుత్వం ఐదు లక్షలు ఇస్తామని చెప్పి మోసం చేసింది మీరు కాదా నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ 10 లక్షల ఇస్తామని చెప్పింది ఎవరు అని ప్రశ్నించారు. ప్రజలు ఏదీ మర్చిపోలేదు వారికి అన్నీ తెలుసు అని ఓటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చి మరల ఇదే ప్రభుత్వం కావాలని ప్రజల ద్వారా మనలను పొందుతామని మీరు ఎన్ని మభ్యపెట్టిన చేసిన తప్పులకు శిక్ష అనుభవించి తీరుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, బొర్రా నరసింహారావు, సొసైటీ అధ్యక్షుడు గొంది చంద్రయ్య, వైస్ ఎంపీపీ వడ్డాణపు భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ వెంకటేశ్వర రెడ్డి, క్లస్టర్ కన్వీనర్ ముత్యాల సిద్ధార్థ, దేవస్థానం చైర్మన్ బొర్రా ఆదినారాయణ, ముత్యాల చంద్రశేఖర్, కోట్ల బాలయ్య, పాయం రామారావు బీరక ప్రకాశరావు, రేవుశివ, బొర్రాసూరి, జనసేన అధ్యక్షుడు ములకాల సాయి కృష్ణ, కార్యదర్శి బాబుల అంజన్ రావు, బిజెపి అధ్యక్షుడు ముత్యాల రాంబాబు, కడుపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకుల పంపిణీలో లోపాలు లేకుండా చేయటానికే ఈ స్మార్ట్ రేషన్ కార్డు



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

రేషన్ సరుకుల పంపిణీలో లోపాలు లేకుండా చేయాలన్న ధ్యేయంతోనే, వన్ నేషన్ వన్ రేషన్ నినాదంతో ఈ స్మార్ట్ కార్డ్ రేషన్ కార్డుల అమలులోకి తెచ్చింది కూటమి ప్రభుత్వం అని జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి అన్నారు. డిజిటలైజేషన్ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను మండలంలోని అన్ని రేషన్ దుకాణాల వద్ద పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధగా వడ్డిగూడెం కాలనీ రేషన్ దుకాణం వద్ద మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, ఎంపీపీ కారం లక్ష్మీ, స్తానిక సర్పచ్ ఎస్ నరసమ్మ వారి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ స్మార్ట్ కార్డు విధానం ద్వారా రాష్ట్రంలో దేశంలో ఎక్కడి నుంచైనా లబ్ధిదారులు రేషన్ పొందే అవకాశం ఉన్నదని, నిరుపేదలకు రేషన్ సరుకులు సక్రమంగా అందించాలి అన్న ఉద్దేశంతోనే ఈ స్మార్ట్ కార్డు విధానాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చిందని అన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులు మీద రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీ నాయకుల బొమ్మలు ఏవీ లేకుండా లబ్ధిదారుని ఫోటో తప్పా ఎవరి ఫొటోలు లేకుండా, ప్రభుత్వం యొక్క రాజముద్ర తోటి ఈ స్మార్ట్ కార్డులు కూటమి ప్రభుత్వ హయాంలో ఈరోజు మన ముందుకు వచ్చాయి, దీనిలో క్యూఆర్ కోడ్ ఉంటుంది ఆ కోడ్ ని స్కాన్ చేస్తే చాలు మన కుటుంబ సభ్యుల వివరాలు, మనం ఎంత బియ్యం తీసుకోవాలి, ఎంత పంచదార తీసుకోవాలి తదితర మన పూర్తి వివరాలు అందులో వస్తాయి అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ వై సరస్వతి, ఆర్ఐ ఎం రామకృష్ణ, విఆర్వో భవానీ, రేషన్ షాప్ డీలర్ తిరుపతమ్మ, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, బొర్రా నరసింహారావు, ముత్యాల సిద్దు, బీజేపీ అధ్యక్షులు ముత్యాల రాంబాబు, శేఖర్, బొర్రా ఆది, బొర్రా సూరి, కడుపు రాజు, ముత్యాల జలబాబు, కోట్ల బాలయ్య, కోట్ల అప్పాజీ, జనసేన అధ్యక్షులు మూలకాల సాయి కృష్ణ, కడుపు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరు కార్యక్రమంలో పాల్గొన్న ముదునూరి కృష్ణంరాజు



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు తాడేపల్లిగూడెం పట్టణంలో మాజీ మంత్రులు కొట్టు సత్యనారాయణ, కానుమూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు



ముదునూరి మురళీ కృష్ణంరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారందరూ భారీ నిరసన ర్యాలీగా వైస్సార్సీపీ శ్రేణులు,రైతులతో కలిసి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా మురళీరాజు మీడియాతో మాట్లాడుతూ మాట్లాడుతూ రైతులు యూరియా కోసం బారులు తీరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఎరువులు కొరత ఏర్పడిందని,రైతులకు సరిపడా పంపిణీ కావడం లేదని ఆరోపించారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఎరువులు కొరత లేదని,కూటమి ప్రభుత్వం రాగానే ఎందుకు ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రశ్నించారు.రైతులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైయస్సార్సీపీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌలు రైతు సర్టిఫికెట్లు పంపిణీ చేసిన టిడిపి మండల అధ్యక్షుడు జ్యోతుల



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

కూటమి ప్రభుత్వం సదుద్దేశంతో తలపెట్టిన కౌలు రైతుల సర్టిఫికెట్లను సద్వినియోగం చేసుకోవాలని ఏలేశ్వరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు అన్నారు. ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామ సచివాలయంలో మంగళవారం కౌలు రైతులకు సర్టిఫికెట్లను అయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు ఏలేరునీటి సంఘం అధ్యక్షులు ఎస్ జి వి సుబ్బరాజు . లింగంపర్తి కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్ మండల తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట శ్రీధర్. లింగంపర్తి సొసైటీ మాజీ అధ్యక్షులు చిక్కాల లక్ష్మణరావు ఏలేశ్వరం మండలం బిజెపి అధ్యక్షులు ఏనుగు ధర్మరాజు కౌలు రైతులు వీ.ఆర్. ఏలు సిబ్బంది పాల్గొన్నారు

## లింగంపర్తి విజయ గణపతి ఆలయం వద్ద అన్నదానం



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో శ్రీ నూకాలమ్మ గుడి వద్ద గల విజయ గణపతి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రులు ఉత్సవాల్లో జరుగుతున్న అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి జ్యోతులు పెదబాబు తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట శ్రీధర్ ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతటీ ఈశ్వరరావు ఉత్సవ కమిటీ సభ్యులు గేడ్డం నూక పతి రావు. భీముని జయబాబు గేడ్డం నాగేశ్వరావు.సత్తిబాబు మరియు నూకాలమ్మ గుడి వీధి కమిటీ సభ్యులుభక్తులకు అన్నదాన సంతర్పణ చేశారు.

## కన్నబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాడు లారీ యూనియన్ సభ్యులు



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ఆంధ్రప్రదేశ్ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ డైరెక్టర్గా నియ మితులైన కొమ్ముల తిరుపతి కుమార్ అలియాస్ కన్నబాబు ని ప్రత్తిపాడు మండల లారీ యూనియన్ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపి ఆయనకు పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు అందరికీ కృతజ్ఞతలు తెలిపి ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ గా తనను సిఫార్సు చేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి లోకేష్ కి ఇతర నాయకులకు ప్రత్తిపాడు మండల లారీ యూనియన్ సభ్యులకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## కిమిడి కళా వెంకట్రావుని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం అనంతపురం జిల్లాలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బుధ వారం నిర్వహిం చనున్న“సూపర్సిక్స్ సూపర్ హిట్” కార్యక్రమానికి హాజరు కావడానికివెళ్తుండగా, కర్నూలు విమా నాశ్రయంలో ఎచ్చెర్ల శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావుని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, 40 ఏళ్లకు పైగా రాజకీయ అనుభవం కలిగిన సీనియర్ నాయకులను కలవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు, మార్గనిర్దేశకంగా నిలిచి, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటుగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

బుధవారం , 10 సెప్టెంబర్, 2025


## దివ్యాంగ ప్రతిభ విద్యార్థులకు సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రతిభ కనబరిచిన దివ్యాంగ విద్యార్థులను మంగళవారం ఘనంగా సన్మానించారు. పట్టణంలోని భవిత కేంద్రంలో వివిధ ప్రతిభావంతుల పిల్లలకు సంబంధించి సయ్యద్, నాగశ్రీ అనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఐటిఐ మొదటి సంవత్సరం ఉత్తీర్ణులయ్యారు. దివ్యాంగుల్లో ఉన్న ప్రతిభను గుర్తించిన మండల విద్యాశాఖ అధికారి గంగప్ప ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, జిల్లా సహిత విద్య సమన్వయకర్త ఆనందబాబు, బైసాని రాంప్రసాద్ ఆయా విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతిభకు వైకల్యం అడ్డు కాదని ఎంతోమంది వైకల్యం ఉన్నవాళ్లు అత్యుత్తమ స్థానానికి ఎదిగారని వాళ్లను ఆదర్శంగా తీసుకొని వికలాంగులు కూడా ఎదగాలని కోరారు. ఆనందబాబు మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాలను వివరించారు, అధైర్య పడకుండా శ్రద్ధగా చదువుకోవాలని తెలిపారు. ఎంఈఓ గంగప్ప మాట్లాడుతూ, వివిధ ప్రతిభావంతులు నిక్కీ, ఉజశిక్ డాక్టర్ సంజీవరాయ శర్మ, లను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టు ప్రసన్నలక్ష్మి సూర్యనారాయణ, రామిరెడ్డి, ఫిజియోథెరపిస్ట్ రూపేష్ నాయక్, భవిత కేంద్రం ఉపాధ్యాయులు లలిత, నందిని తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ముస్లిం నూర్బాషా (దూదేకుల) కార్పొరేషన్ డైరెక్టర్ గా: రాళ్లపల్లి షరీఫ్

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



ఏపీ ముస్లిం నూర్బాషా (దూదేకుల) కార్పొరేషన్ డైరెక్టర్ గా ధర్మవరం నియోజక వర్గంలోని గూడ్స్ కొట్టాల చెందిన మాజీ మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ భావమ్మ కుమారుడు రాళ్లపల్లి షరీఫ్ ను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. గతంలో అనంతపురం జిల్లా టీడీపీ, దూదేకుల/నూర్ బాషా సంక్షేమ సంఘం లో చురుకుగా పనిచేశారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశారు. రాళ్లపల్లి షరీఫ్ మాట్లాడుతూ ధర్మవరం టిడిపి నాయకులకు, దూదేకుల సంఘ సభ్యులకు, నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీర్, భాషా, దస్తగిరి, రసూల్ భాష, మస్తాన్, బాబయ్య పాల్గొన్నారు.

## మానేపల్లి లో యూరియా పంపిణీ

### రైతులకు డ్రోన్ పై అవగాహన



ప్రజా భూమి, లేపాక్షి:

మండల పరిధిలోని మానేపల్లి, లేపాక్షి 3 రైతు సేవ కేంద్రాల్లో మంగళవారం యూరియా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండల ప్రత్యేక అధికారి సుదర్శన్, ఏ డి ఏ కృష్ణయ్య, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి శ్రీలతలు యూరియా పంపిణీని పర్యవేక్షించారు. రెండు రైతు సేవా కేంద్రాల్లోనూ 140 బస్తాల చొప్పున రైతులకు యూరియాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ కృష్ణయ్య మాట్లాడుతూ, యూరియాకు బదులుగా నానో యూరియాను వినియోగిస్తే పంటల్లో అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. అనంతరం డ్రోన్ పరికరం వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో రైతులకు ప్రయోగాత్మకంగా వివరించారు. ఒక్కో డ్రోన్9.80 లక్షల రూపాయలు విలువ చేస్తుందని, అందులో 80% ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఐదుగు రు ఒక యూనిట్ గా ఏర్పడి డ్రోన్ ను తీసుకోవచ్చున్నారు. డోన్ తీసుకునే వారికి 12 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ అమరేష్, పోలీసులు, వీఆర్వోలు, ఆర్ ఎస్ కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ తో సమాజానికి ముప్పు

### -డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఫైరోజా బేగం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

తొలి దశలోనే క్యాన్సర్ ను గుర్తించి అరికట్టడానికి వైద్య ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డాక్టర్ ఫైరోజా బేగం సూచించారు. మంగళవారం పట్టణంలోని జిల్లా ప్రభుత్వాస్పత్రి సెమినార్ హాలులో జరుగుతున్న ఎన్సీడీ 4.0 శిక్షణా కార్యక్రమాన్ని డీఎం అండ్ హెచ్ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్యాన్సర్ తో సమాజానికి ముప్పు అన్నారు. లక్షణాలు కనిపించకముందే క్యాన్సర్ లక్షణాలు గుర్తించడం ద్వారా చికిత్స సులభతరమవుతుందని చెప్పారు. ప్రతి ఒక్క ఏఎన్ఎం, ఎన్సీడీ 4.0లో క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ ద్వారా క్షేత్రస్థాయిలో పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, తదితర వాటిని ఖచ్చితంగా ప్రాథమిక దశలోనే గుర్తించడం ఎంతో అవసరమన్నారు. క్యాన్సర్ గుర్తింపు కోసం ఇంటింటి సర్వే చేయాలన్నారు. అదే విధంగా దీనికి ముఖ్య బాధ్యతగా మెడికల్ ఆఫీసర్ కచ్చితంగా వ్యవహరించాలని, ఎన్సీడీను మానిటరింగ్ చేసుకుని ఈ క్యాన్సర్ కేసులు గుర్తించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు దీనిపై జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందజేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో డీఐఓ డాక్టర్ నాగేంద్ర నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ కుమార్, డీపీహెచ్ఎన్ఓ వీరమ్మ, సీహెచ్ఓ వన్నప్ప, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.




## మంత్రివర్గ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

### -వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తే సహించేది లేదు -బిఎస్పీ నాయకుల డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం బహుజన సమాజ్ పార్టీ హిందూపురం నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు, డిఎస్పీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట వడ్డే నాగరాజ్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను వైద్య విద్యను దూరం చేయడానికి మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తూ మంత్రివర్గంలో నిర్ణయం తీసుకోవడం సరైనది కాదన్నారు. దీనివల్ల బహుజన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం వల్ల ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు వైద్యులు కావాలన్న కలలను చిదిమేస్తున్నారని వాపోయారు. సీట్లన్నీ ప్రైవేట్ వ్యక్తులకు సీఎం చంద్రబాబు, రాష్ట్ర మంత్రులు విక్రయించుకుంటున్నారని ఆరోపించారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పాలన లోకి వస్తే బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన నాయకుల, ఇతర వ్యక్తులకు మెడికల్ సీట్లను కోట్లాది రూపాయలకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రైవేటీకరణ వైపే అడుగులు వేస్తుంటారని, తమ క్యాబినెట్ లో ఉన్న మంత్రి నారాయణ విద్యాసంస్థలు నడుపుతున్న వారికి మెడికల్ కళాశాలను ధారదత్తం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఉందని నాయకులు పేర్కొన్నారు. వైద్య విద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసే విధానాన్ని ఆపేసి ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు దాసరి ఈశ్వరయ్య, పెన్నయ్య, సుబ్బరాయప్ప, క్రిష్టప్ప, వెంకటేశప్ప, నారాయణప్ప, రామప్ప, రామాంజినప్ప, నరసింహప్ప, రవికుమార్, మూర్తి, ఆదినారాయణ, తిరుమలేష్, గట్టు తిప్పయ్య,పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన- చెక్కులు పంపిణీ

ప్రజాభూమి ,పుట్లూరు




పుట్లూరు మండలంలోని నాయకుని పల్లి, చాల వేముల గ్రామాలలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకుని పల్లి గ్రామానికి చెందిన మునిరెడ్డి అనే రైతు వయసు ( 40 సంవత్సరాలు) ఐదు నెలల క్రితం పొలం వద్ద కరెంటు ట్రాన్స్ఫార్మర్ వద్ద మరమ్మత్తులు చేయుచుండగా కరెంటు తగిలి అక్కడికక్కడే మరణించడం జరిగినది. అలాగే చాలు వేముల గ్రామానికి చెందిన రాజకుల్లాయప్ప (వయసు 22 సంవత్సరాలు) అనే వ్యవసాయ కూలీ కరెంట్ షాక్ తో మరణించడం జరిగిందని అయితే వీరిద్దరికీ పిఎంజెజెబి వై, పిఎంఎస్బివై అనే ప్రమాద బీమా పథకాలు ఇరువురికి ఉన్నందువలన వారికి ఈరోజు రెండు లక్షల రూపాయలు ప్రకారం డబ్బులు వారి అకౌంట్ కి జమ చేయడం జరుగుతుందని,అలాగే ప్రతి కుటుంబంలోనూ 18 సంవత్సరాలు నిండి 70 సంవత్సరాలలోపు ఉన్నవారు ప్రతి ఒక్కరు ఈ రెండు రకాల ప్రమాద బీమా పథకాలను నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ప్రతి కుటుంబానికి ప్రస్తుత కాలంలో కనీసం రెండు రకాల జీవిత బీమాలు అవసరము అందులో ముఖ్యమైనవి ప్రధానమంత్రి జీవిత బీమా యోజన 18 నుంచి 50 సంవత్సరాల లోపు వయసు సంవత్సరానికి 436 రూపాయలు మాత్రమే ప్రీమియం 50 ఏళ్ల లోపు వ్యక్తి సహజంగా మరణిస్తే 2 లక్షల రూపాయలు నామినీకి అందిస్తారు మరియు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం సంవత్సరానికి కేవలం 20 రూపాయలు మాత్రమే ప్రీమియం వ్యక్తికి ఎటువంటి ప్రమాదాలు జరిగి చనిపోయిన శాశ్వతంగా వికలాంగులైన రెండు లక్షల రూపాయలు నామినీకి అందిస్తారనీ పాక్షికంగా వికలాంగులు అయితే లక్ష రూపాయలు నామినీకి అందుతుంది ఈ డబ్బు ఆ కుటుంబాల ఆర్థిక పరిస్థితికి ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో సి ఎఫ్ ఎల్ పుట్లూరు కౌన్సిలర్ లు ఎస్ కృష్ణవేణి,మౌనిక ,చంద్ర ,బ్యాంక్ కరస్పాండెంట్ కృష్ణయ్య ఆనిమేటర్ కుల్లాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరు కార్యక్రమానికి బయలుదేరిన లేపాక్షి వైకాపా నేతలు.

ప్రజా భూమి,లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి తో పాటు పలు గ్రామాల నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెనుకొండ లో నిర్వహిస్తున్న అన్నదాత పోరు బాట కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెనుకొండ డివిజన్ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్రమానికి వైకాపా మండల కన్వీనర్ నిసార్ అహ్మద్, మండల ఉపాధ్యక్షులు ఆంజన రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు పక్షాన నిలబడుతుందన్నారు. రైతుల సమస్యల కోసం పోరాడుతుందన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను అందించలేని స్థితిలో ఎన్డీఏ ప్రభుత్వం ఉందన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ గౌడ్, శంకరప్ప, మల్లన్న,రవికుమార్ లతోపాటు పలువురు ఉన్నారు.

## సేవల నాణ్యత మెరుగుపర్చుకోవాలి-డిఎం అండ్ హెచ్ డాక్టర్ ఫైరోజా బేగం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య అరోగ్య సిబ్బంది రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందిచాలని డిఎం అండ్ హెచ్ డాక్టర్ ఫైరోజా బేగం ఆదేశించారు. మంగళవారం రూరల్ మండల పరిధిలోని కిరికెర బసవనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఫార్మసీ, ల్యాబ్, ఏఎన్సీ, పీఎన్సీ రిజిస్టర్లు పరిశీలించారు. జ్వరం కేసులు, దీర్ఘకాలిక వ్యాధులు, ప్రసవాలు, టీకాలు పై వివరాల ను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫైరోజా బేగం ఎఫీపీ, ఫీల్డ్ వర్క్, రికార్డు ఖచ్చితత్వం పాటించాలన్నారు. సేవల నాణ్యత మెరుగుపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్యానికి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు "అనంత"లో "సూపర్ సిక్స్ సూపర్ హిట్" విజయోత్సవ సభ

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాక అనంతలో సభకు భారీ ఏర్పాట్లు





ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

ఎన్నికల హామీలు భాగంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలులో సాధించిన విజయాన్ని రాష్ట్ర ప్రజలకు తెలియజేసేందుకు అనంతపురంలో బుధవారం "సూపర్ సిక్స్ సూపర్ హిట్" విజయోత్సవ సభను నిర్వహించనున్నారు. ఇందుకోసం నగరంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో ఉన్న ముత్యాల రెడ్డి లేఔట్ లో నిర్వహించనున్న ఈ విజయోత్సవ సభకు కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అతిరథ మహారథి హాజరవుతున్నారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, కూటమి నేతలు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మధ్యాహ్నం 1:30 గంటలకు అనంతపురం చేరుకుని బహిరంగ సభ అనంతరం సాయంత్రం 4:35 గంటలకు తిరిగి వెళ్తారు. పవన్ కళ్యాణ్ సైతం హైదరాబాదు నుంచి బయలుదేరి, ఇదే సమయంలో సభకు చేరుకుని అనంతరం తిరిగి వెళ్తారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కూటమి రాష్ట్ర నాయకులు, మంత్రులు, సభ ఏర్పాట్ల పర్యవేక్షకులు, అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి., జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్ని రకాల చర్యలు చేపట్టారు. సభకు తరలించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం నేపథ్యంలో అనంతపురం నగరంలోని జాతీయ రహదారులు బెంగళూరు– హైదరాబాద్, బళ్లారి చెన్నై, ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆ మేరకు వాహన రాకపోకలు సాగించాలని జిల్లా ఎస్పీ జగదీష్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అనంతపురం చేరుకున్న మంత్రులకు స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మధ్యాహ్నం విందు ఏర్పాటు చేశారు. ఈ విజయోత్సవ సభ నిర్వహణ నేపథ్యంలో అనంతపురం నగరంలోని ప్రభుత్వ అతిథి గృహాలతో పాటు సాధారణ లాడ్జిలు మొదలు టూ స్టార్ లాడ్జిల వరకు రాజకీయ నాయకులు, ప్రముఖుల కోసం రిజర్వ్ చేశారు. ఈ సందర్భంగా అనంతపురం నగరం పసుపుపచ్చ రంగును అలుముకుంది.

## ఎముకల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -ఘనంగా ఫిజియోథెరపీ వైద్యుల దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎముకలకు సంబంధించి వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బెంగుళూరుకు చెందిన స్పైన్ ఆసుపత్రి వైద్యులు గోపాల్ పేర్కొన్నారు. మంగళవారం హిందూపురంలో ఫిజియోథెరపీ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ వైద్యులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వైద్యులు గోపాల్ మాట్లాడుతూ, వెన్నెముక, ఎముకలకు సంబంధించి ఏమైనా వ్యాధులు సోకితే నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు పొందాలన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల వెన్నెముక, మెడ, కీళ్ల నొప్పులకు సంబంధించి వ్యాధులను నయం చేసుకోవచ్చున్నారు. వెన్నెముక, మెడ వ్యాధులకు సంబంధించి ఫిజియోథెరపీ ఒక్కటే సరైన వైద్యమన్నారు. ప్రస్తుతం ఫిజియోథెరపీలో ఎంతో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు అంజన్ కుమార్, అనిల్ కుమార్, సతీష్, వెంకటేష్, ఇమ్రాన్, ఇర్ఫాన్, ఉన్నికృష్ణ, శ్రీలక్ష్మి, పరిమళ, శిరీష, సుమయ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి మించిన సంపద లేదు

### -ఎయిడ్స్, క్షయ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ 5కే రన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వక్తలు పేర్కొన్నారు. ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదన్నారు. మంగళవారం క్షయ, ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ 5 కే రన్ నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ రన్ ను మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభమైన రన్ వివిధ ప్రాంతాల గుండా కొనసాగింది. వందలాదిమంది యువతీ యువకులు ఈ రన్ లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎంతటినైనా జయించే శక్తి క్రీడాకారులకు ఉంటుందని తెలిపారు. నిత్యం క్రీడలు, యోగా లాంటివి ఆచరిస్తే రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. అందుకే క్రీడాకారుల ద్వారా అవగాహన ర్యాలీని నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పీహెచ్ పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. అనంతరం ప్రతిభ కనబరిచిన యువతి యువకులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఎన్.ఎస్.పి.ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రగతి, చైతన్య సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి పీహెచ్సీలో గర్భవతులకు అన్నదానం

### నా జీవితకాలం మాతృమూర్తులకు పౌష్టికాహారం అందజేస్తా. వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమానందన్.

ప్రజా భూమి, లేపాక్షి



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు మంగళ వారం రమామణి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమా నందన్ గర్భవతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన మాతృ మూర్తి పేరున జీవితకాలం లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షల నిమిత్తం వచ్చే గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే రమామణి చారిటబుల్ ట్రస్ట్ పేరుతో పలు సామాజిక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి కూడా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకట చిరంజీవి 75 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి కరణం రమానందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టికాహారం అందజేశారు. తన జీవితకాలం లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పరీక్షల నిమిత్తం వచ్చే గర్భవతులకు పౌష్టిక ఆహారం అందజేస్తానని చైర్మన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ సుబ్ర హ్మణ్యం,పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, వైద్యఆరోగ్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు,గర్భవతులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ మహమ్మరిని శాశ్వతంగా అంతం చేయడం యువతకే సాధ్యం

### -ఉమ్మడి జిల్లాల ఎయిడ్స్ నియంత్రణ సంస్థ కోఆర్డినేటర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఎయిడ్స్ భూతాన్ని భూమండలం నుంచి శాశ్వతంగా అంతం చేయడానికి విద్యార్థి యువత నడుం బిగించాలని ఉమ్మడి జిల్లాల ఎయిడ్స్ నియంత్రణ సంస్థ కోఆర్డినేటర్ జి. వి. రమణ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ యువజన ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రగతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులైన యువత కూడా పెడదారిన పట్టి హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడుతున్నారన్నారు. ప్రజలందరిలో దీని పట్ల అవగాహన కల్పించడానికి, గ్రామీణ ప్రాంతాల వారికి చైతన్యం నింపడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించాలన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేష్ మెమొంటోతో సత్కరించారు. అనంతరం అవగాహన సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. రంగనాయకులు, కళాశాల సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ బీ. నరసింహులు, వైద్య సిబ్బంది, శ్వేత మంజుల పాల్గొన్నారు. కాగా పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించిన బీకాం తృతీయ సంవత్సర విద్యార్థి పి.రాధిక, ద్వితీయ స్థానం సాధించిన బీకాం ద్వితీయ సంవత్సర విద్యార్థిని యు. పల్లవి లను, కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది, ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్, అభినందించారు.

## డిపిఓ హామీతో సమ్మె విరమణ
### - వెంటనే విధుల్లోకి చేరాలని సూచన



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పంచాయతీలో పనిచేస్తున్న వివిధ కార్మిక సిబ్బంది గత ఆరు రోజుల నుంచి సమ్మె చేస్తున్న నైపథ్యంలో డిపిఓ రాజ్యలక్ష్మి స్పందించి తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమ్మె కారణంగా వేంపల్లెలో ఎక్కడ చూసినా చెత్త చెదారం కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. దోమలు, పందుల బెడదతో రోగాల బారిన పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మంగళవారం డిపిఓ రాజ్యలక్ష్మి, డిఎల్పిఓ రమాదేవి వేంపల్లెకు విచ్చేసి, ఆయా కార్మిక సిబ్బందితో చర్చలు జరిపారు. తమకు రావాల్సిన జీతాలు చెల్లిస్తామని, వెంటనే సమ్మె విరమించి విధుల్లోకి చేరేలాని సూచించారు. అలాగే తమ పిఎఫ్, ఇతర పెండింగ్ బకాయిలు కూడా పరిష్కరించాలని డిపిఓకు సిబ్బంది కోరారు. వీటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని డిపిఓ హామీ ఇచ్చారు. తమ వేతనాలు జమ కానీ పక్షంలో తిరిగి సమ్మె చేస్తామన్నారు.

## దళితులపై దాడులు అరికట్టాలి
### దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్

ప్రజాభూమి, పులివెందుల



దళితులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నా యని, ప్రభుత్వాలు దాడులను వెంటనే అరికట్టాల ని దళిత ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. రమేష్ బాబు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉండి నియోజకవర్గం కాళ్ల మండలం సిసలి గ్రామంలో మాలలపై దాడులు చేయడం దారణమన్నారు. ఈ దాడులలో మహిళలకు యువకులకు తీవ్రంగా గాయాలయ్యాయి అన్నారు. గతంలో కూడా ఇక్కడ దళితులపై దాడి జరిగిందన్నారు. మొన్న చెరుకువాడలో, ఇలా వరుసగా దాడులు చేయడం బాధాకరమన్నారు. గతంలో ఉండి నియోజకవర్గం లో అగ్రకులాల వారు అంబేద్కర్ ఫ్లెక్సీలు చింపివే యడం జరిగిందన్నారు. రోజురోజుకు దళితులపై దాడులు పెరుగుతూనే పోతు న్నాయి అన్నారు. వెంటనే దళితుల మీద దాడులను అరికట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## దళితులపై దాడులు అరికట్టాలి
### దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్



ప్రజాభూమి, పులివెందుల

దళితులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నా యని, ప్రభుత్వాలు దాడులను వెంటనే అరికట్టాల ని దళిత ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. రమేష్ బాబు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉండి నియోజకవర్గం కాళ్ల మండలం సిసలి గ్రామంలో మాలలపై దాడులు చేయడం దారణమన్నారు. ఈ దాడులలో మహిళలకు యువకులకు తీవ్రంగా గాయాలయ్యాయి అన్నారు. గతంలో కూడా ఇక్కడ దళితులపై దాడి జరిగిందన్నారు. మొన్న చెరుకువాడలో, ఇలా వరుసగా దాడులు చేయడం బాధాకరమన్నారు. గతంలో ఉండి నియోజకవర్గం లో అగ్రకులాల వారు అంబేద్కర్ ఫ్లెక్సీలు చింపివే యడం జరిగిందన్నారు. రోజురోజుకు దళితులపై దాడులు పెరుగుతూనే పోతు న్నాయి అన్నారు. వెంటనే దళితుల మీద దాడులను అరికట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## హిందూ దేవతలపై అసభ్యకరంగా మాట్లాడిన వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

ప్రజాభూమి, పులివెందుల

హిందూ దేవతలపై అసభ్యకరంగా మాట్లాడిన షేక్ ఉస్మాన్ భాష పై దేశద్రోహం కేసు నమోదు చేయాల ని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూష ణ్ రెడ్డి డి. ఎస్. పి మురళి నాయక్ ను డిమాండ్ చేశారు. పులివెందుల పట్టణానికి చెందిన షేక్ ఉస్మాన్ భాష అనే వ్యక్తి మంగళవారం సోషల్ మీడియాలో ఉస్మాన్ భాష హిందూ దేవుళ్లను కించపరిచేలా వీడియోలో చూసి హిందూ జేఏసీ నాయకులు ఉస్మాన్ భాషను మంగళవారం మధ్యాహ్నం పూల అంగళ్ళ సర్కిల్ వద్ద హిందూ జేఏసీ నాయకులు పట్టుకొని దేహ శుద్ధిచేసి పోలీసులకు అప్పగించారు. అనంతరం ఉస్మాన్ భాషను పోలీసులు స్టేషన్ కు తరలించారు. అనంతరం హిందూ జేఏసీ నాయకులు అర్బన్ స్టేషన్ నందు ఉస్మాన్ భాష పై చర్యలు తీసుకోవా లని ధర్నాకు దిగారు. ఈ సంఘటనపై మురళి నాయక్ కు ఉస్మాన్ భాష చేసిన వివాదాస్పద వాక్యాలను వీడియోల రూపంలో డిఎస్పీ అందజే శారు.అనంతరం శశిభూషణ్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూషేక్ ఉస్మాన్ భాష హిందూ దేవుళ్ళ పై అసభ్యపదజాలంతో సోషల్ మీడియాలో వీడియో కాల్స్ మాట్లాడటం చూస్తుంటే తీవ్రవాది అని అనుమానం ఉందన్నారు.హిందువుల విశ్వాసమైన దేవుళ్లపై అసభ్యకరంగా మాట్లాడి హిందువుల మనోభావాల ను దెబ్బతీసేలా ఉన్నాయని కావున కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ జేఏసీగా డిఎస్పి ని కోరా రు. ఈ కార్యక్రమంలో హిందూ జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాత పోరుబాట లో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి వైసిపి నాయకులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



బద్వేల్ ఆర్డీవో ఆఫీస్ దగ్గర అన్నదాత పోరుబాట. వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు. అన్నదాత పోరుబాటను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి. ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాజీ ప్రభుత్వ సలహాదారు పోసి రెడ్డి నాగార్జున రెడ్డి ఆదిత్య రెడ్డి. గురు మోహన్ ఇక వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆర్టీవో వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు సంబంధించి పండించిన పంటలు. మిరప. ఉల్లి. వరి. పసుపు. మామిడి. చీని. మరియు ఇతర పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని. ఇప్పుడు రైతులకు యూరియా అంధక. బ్లాక్ మార్కెట్లో కొనవలసిన పరిస్థితి వచ్చిందని మామూలుగా 250 రూపాయలు కాగా. ఇప్పుడు 450 రూపాయలకు కొనవలసిన పరిస్థితి ఏర్పడిందని. గత ప్రభుత్వంలో ఆర్ బి కే ల ద్వారా రైతులకు కావాల్సిన ఎరువులు సరఫరా చేసేవారని. విత్తనాలు. మరియు రైతులకు సంబంధించి ఇన్సూరెన్స్ పాలసీ ప్రభుత్వమే చేస్తూ ఉండేదని . క్రాప్ బుకింగ్ కూడా ప్రభుత్వ నిర్వహించేది అనిఇప్పుడు అవన్నీ కూడా లేవని రైతులు అవస్థలఫా లు అవుతున్నారని. గతంలో చంద్రబాబు వ్యవసాయం దండగా అన్నారని. ఆ తరువాత వైయస్ రాజశేఖర్ రెడ్డి వ్యవసాయం పండుగ అనే విధంగా రైతులకు అన్ని విధాల సహకరించాలని ఉచిత విద్యుత్ ఇవ్వడం జరిగిందని. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు రైతులకు అన్ని విధాలా సహకారం అందించే వారిని . ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసేదని.ఇప్పుడు ఈ ప్రభుత్వంలో అవన్నీ లేవని రైతులు వాపోతున్నారని వారన్నారు.

## డిపిఓతో తులసిరెడ్డి చర్చ - పంచాయతీకి రెగ్యులర్ ఇఓ నియమించండి
### - పారిశుద్ధ్య, వాటర్ స్కీమ్ సిబ్బందికి వేతనాలు చెల్లించండి

ప్రజాభూమి, వేంపల్లె



గత ఆరు నెలలుగా పంచాయతీకీ రెగ్యులర్ ఇఓ లేరని, పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య, వాటర్ స్కీమ్ సిబ్బందికి వేతనాలు చెల్లించని కారణంగా సమ్మె చేస్తున్నారని, దీంతో ఎక్కడ చూసినా మురికి కుప్పలుగా దర్శనమిస్తున్నాయని, పంచాయతీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిణి రాజ్యలక్ష్మి ని కోరారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయానికి విచ్చేసిన డిపిఓతో తులసి రెడ్డి చర్చించారు. అంతకు ముందు తమకు న్యాయం చేయాలని, తమ పెండింగ్ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ పంచాయతీ కార్యలయం ముందు ఆయా సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. వీరికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ధృవకుమార్ రెడ్డి మద్దతు తెలిపారు. మురికి కుప్పాలా తయారైన వేంపల్లె ని కాపాడాలని, కార్మిక సిబ్బందికి జీతాలు చెల్లించి, వెంటనే విధుల్లోకి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయనతో పాటు ఏఐటియూసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు వీరికి మద్దతు తెలిపారు. అనంతరం జీతాలు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని, వెంటనే విధుల్లోకి చేరాలని డీపిఓ రాజ్యలక్ష్మి, డిఎల్పిఓ రమాదేవి సిబ్బందికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి రామ్మోహన్ రెడ్డి, టిడిపి నేత షబ్బీర్, మాజీ కోఆప్షన్ సాదక్ వలి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు కు రైతుల కష్టం ఏం తెలుసు
### బ్లాక్ మార్కెట్లోకి తరలి వెళ్తున్న యూరియాను ప్రభుత్వం వెంటనే రైతులకు ఇవ్వాలి
### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



మొదటినుండి చంద్రబాబు నాయుడు వ్యవసాయం దండగ అనే చెప్తూనే ఉన్నాడని, రైతుల కష్టం చంద్రబాబుకు ఏమి తెలుసని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. పాత ఎమ్మెల్యే కార్యాలయం నుంచి అంబకపల్లె రోడ్డు లోని ఆర్డిఓ ఆఫీస్ వరకు అన్నదాతకు అండగా నిరసన ర్యాలీ మంగళవారం నిర్వహించా రు. ఈ ర్యాలీలో వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీవైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, బలరామిరెడ్డి వైకాపా నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా ఆర్డిఓ కార్యాలయం చేరుకొని ఆర్డీవో కార్యాలయంలో ఇన్చార్జ్ ఆర్డిఓ కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వి సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతులకు యూరియాను కూడా సక్రమంగా అందించలేక ప్రభుత్వం విఫలమైందన్నా రు.బ్లాక్ మార్కెట్లోకి తరలి వెలుతున్న యూరియా ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు పండిస్తున్న ప్రతిపంటకు గిట్టుబాటు ధర రాక పూర్తిగా అప్పుల ఊబిలోకూరుకుపోతున్నారు, మరి కొంతమంది అప్పులు తీర్చలేక అంతే కాకుండా రైతులు దళారుల చేతిలో మోసపోతూనే ఉన్నారు అన్నారు.రైతులకు న్యాయం జరిగేంత వరకు వైఎస్ఆర్సిపి రైతుల తరఫునపోరాడుతూనే ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలోఅంబకపల్లె బాబు రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పులివెందుల తాలూకా జడ్పిటిసిలు, ఎంపీపీలు, రైతన్నలకు మద్దతుగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం
### రైతుల పక్షపాతి చంద్రబాబు నాయుడు
### పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



రైతులకు ఎవరికి అన్యాయం జరగనివ్వమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అని, రైతులు ఎవరూ అధైర్య పడవద్దని అండగా మేముంటామని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి )అన్నారు. మంగళవారం ఆయన మార్కెట్ యార్డులోని చీని వ్యాపారస్తులతో పులివెందులమార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్, సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసూరా రెడ్డి ల తో కలిసి సమావేశం నిర్వహించారు. అనం తరం ఆయన రైతులతో మాట్లాడుతూ అందరికి మార్కెట్ యార్డ్ లో వ్యాపారస్తులకు రూములు ఇస్తాం చిన్న కుప్ప పెద్ద కుప్ప అనే తేడా ఏమీ ఉండదు అన్నారు.వ్యాపారస్థులు రైతుల తో సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవాలి అన్నారు. మీకు అన్ని విధాలా అండగా ఉంటాం. రైతుల ముసుగులో వైసిపి వాళ్ళు వస్తే సహించేది లేదని ఎంత దూరమైనా వెళ్తామన్నారు.రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. కొంతమంది రైతులు గ్రేడింగ్ విధానాన్ని మిషనరీ ద్వారా జరిపితే బాగుంటుంద ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ గ్రేడింగ్ మిషన్తో చేస్తే పని తొందరగా కాదని మాన్యువల్గా చేస్తేనే పని తొందరగా అవుతుందని ఆయన వారికి తెలిపారు. ధర పాట పాడేటప్పుడు వంద రూపాయలు లేకుండా 500 రూపాయలు పడాలని ఆయన వ్యాపారస్తులకు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు డ్రిప్పులే ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తానే రైతులకు 90% సబ్సిడీతో డ్రిప్పులు ఇవ్వడం జరిగిందన్నారు.బయటి వ్యక్తుల మాట రైతులు నమ్మి మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి సింహాద్రిపురం మాజీ జడ్పీటిసి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాపమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని స్థానిక సుంకులమ్మ ఆలయ సమీపంలో నివాసం ఉంటున్న అమ్మ సేవాసమితి అధ్యక్షుడు పూల రమేష్ బాబు మాతృమూర్తి పూల పాపమ్మ(96) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్ లు వారి నివా సానికి వెళ్లి పాపమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు అమ్మ మృతి పట్ల వారు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మెన్ బ్యాటరీ ప్రసాద్, మాజీ అలయ చైర్మెన్ యార్వ వెంకటసుబ్బయ్య, సాగర్ బాబు, పెద్దవీరయ్య, దర్మిశెట్టి బాబు, కూరగాయల ప్రసాద్, వాసవీ హొటల్ అధినేత సుబ్రమణ్యం, కడియాల లక్ష్మినారాయణ లు పాల్గొన్నారు.

## సాధనకారి ఖాజా రంతును సన్మానించిన ఎంపిటిసి రమణ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఏపీ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ గా "సాధనకారి ఖాజా రంతు" బద్వేల్ నుండి నియమితులు అయినందుకు, మంగళవారం వారిని స్వగృహం నందు ఎంపిటిసి కలవకూరి రమణ నాయుడు మరియు శ్రీకాంత్ ఘనంగా గజ మాలతో సన్మానించటం జరిగినది. ఈ కార్యక్రమం లో పాపయ్య, కరీముల్లా, కేశవ, నాయబ్, నాగేంద్ర, మురళి, శివ, గణేష్ పలువురు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నారిశెట్టి సుప్రజమ్మను సన్మానించిన జంగిటి వెంకటసుబ్బారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



బిజెపి జిల్లా కార్యాలయంలో పోరుమామిళ్ల మండలం టేకురుపేట పంచాయితీ టేకూరుకు చెందిన నారిశెట్టి సుప్రజమ్మకు బద్వేల్ మార్కెటింగ్ యార్డ్ చైర్పర్సన్ పదవి వచ్చిన శుభ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు పుప్పాల శ్రీనాథ్ రెడ్డి కందుల మురళీమోహన్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నా రోజు రమణాచారి నారిసెట్టి సుప్రజమ్మ నారిసెట్టి నాగేంద్ర దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది ..ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల బిజెపి నాయకులు దూల శ్రీనివాస్ రెడ్డి. పోకల బ్రహ్మయ్య. దూల మోహన్ రెడ్డి కందుకూరి చెన్నయ్య. తమ్మిశెట్టి రమణయ్య తిరుమల శెట్టి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## సాధనకారి రంతుని సన్మానించిన చిన్న రంగారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఆంధ్రప్రదేశ్ రవాణా అభివృద్ధి కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ గా సాధనకారి రంతు నియమితులైన సందర్భంగా ఎగువసగిలేరు నీటిసంఘము అధ్యక్షులు కొత్తపల్లి చిన్నరంగారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. కలసపాడు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకునికి డైరెక్టర్ పదవి వచ్చేందుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,రితీష్ రెడ్డి లకు ధన్యవాదములు తెలుపుతున్నట్లు కొత్తపల్లి చిన్నరంగారెడ్డి మీడియా ద్వారా తెలిపారు. ఈ సందర్బంగా శ్రీ వెంకటేశ్వర విద్యా సంస్థల చైర్మన్ కె పాండురంగారెడ్డి, టీడీపీ నాయకులు ప్రసాద్, పెండ్లిమర్రి టీడీపీ నాయకులునాగిరెడ్డి వెంకటరామిరెడ్డి, ముత్తుముల సుబ్బారెడ్డిలతో పాటు మండలం లోని టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున సాధనకారి రంతును కలిసి శుభాకాంక్షలు తెలిపారు,

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను జయప్రదం చేద్దాం
### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



అనంతపురంలోని ఇంద్రప్రస్త నగర్ లో నేడు బుధవారం జరుగు సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి అందరం కలిసి జయప్రదం చేద్దామని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ అన్నారు. మంగళవారం స్థానిక పట్టణం లోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 15 నెలల కాలంలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెలుగు దేశం పార్టీ, జనసేనపార్టీ, బిజెపి పార్టీ లు సిద్ధమయ్యాయని చెప్పారు. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ లు హాజరు కానున్నారని తెలిపారు. సామాజిక పెంఛన్లు రూ. 4 వేలకు పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, మెగా డిఎస్సీ, అన్నా క్యాంటిన్లు, అభివృద్ధి పథకాల ప్రయోజనాలను ప్రజలకు తెలియజేస్తారని చెప్పారు. కావున కూటమి నాయకులు, ముఖ్యంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని దాసరి రవిశంకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ యువ నాయకులు నాగ మల్లిఖార్జున, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుగుట్ట అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలం నల్లగొండవారి పల్లె గ్రామ సమీపంలోని మంగళవారం ఆవుగుట్ట అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు వేద మంత్రోచ్చారణతో స్వామి వారి విగ్రహ ప్రతిష్టను నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, పూజా కార్యక్రమా లు నిర్వహించి విగ్రహ ప్రతిష్ట చేశారు. స్వామి వారికి తమలపాకుల దండలతో, పూలహారాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదా లు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మూడు రోజుల కిందట కుక్కల దాడిలో వానరం(కోతి) మరణించడంతో వానరాన్ని అక్కడ పూడ్చడం జరిగిందన్నారు. గ్రామ పెద్దల సలహాలు సూచనల మేరకు ఆంజనేయ స్వామిని నెలకొల్పితే బాగుంటుందని గ్రామ పెద్దలు నిర్వహించడంతో ఈ అభయ ఆంజనేయస్వామి అక్కడ నెలకొల్పడం జరిగిందని వారు తెలిపారు. గ్రామ సుభిక్షం కోసం ఈ అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తూర్పుగోదావరి 8
బుధవారం , 10 సెప్టెంబర్, 2025

# యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి: అసత్య ప్రచారాలతో వైసిపి కుటిల రాజకీయం.

## వానపల్లి సొసైటీకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



కొత్తపేట – రాష్ట్రంలో, జిల్లాల్లో, కొత్తపేట నియోజకవర్గంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలియజేశారు. మంగళవారం వానపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఆయన ఆకస్మికంగా పర్యటించారు. సొసైటీలో యూరియా నిల్వలు గురించి ఆరా తీశారు. నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలుసుకోవడంతో పాటుగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, కొత్తపేట నియోజక వర్గంలో 4500 బస్తాల యూరియా సిద్ధంగా ఉందని మొత్తం నియోజకవర్గంలో 180 టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఇప్పటికే ఆలమూరు మండలంలో వరి పంటకు ఎరువుల వినియోగం పూర్తయిందని తెలిపారు. వైసిపి నాయకులు ఏమి చేయాలో తెలియక అసత్య ప్రచారాలతో యూరియా అంశాన్ని తెరపైకి తెచ్చారని వ్యాఖ్యానించారు. . క్షేత్రస్థాయిలో పర్యటించి నిజా నిజాలను ప్రజలకు తెలియ జేయాలని వానపల్లి సొసైటీని సందర్శించడం జరిగిందన్నారు. రూ.265 కు యూరియా బస్తా రైతులకు అందుబాటులో ఉన్నాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఏ చిన్న ఇబ్బంది వచ్చినా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ ఇబ్బందులను తొలగిస్తుందని తెలిపారు.. ప్రపంచంలో ఎక్కడ ఏది జరిగినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ముడిపెట్టి దుష్ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. హెరిటేజ్ ఫ్రెష్ లలో ఉల్లిపాయలు అమ్ముతున్నారని ఆయన మాట్లాడడం ఇందుకు నిదర్శనం అన్నారు. హెరిటేజ్ ఫ్రెష్ లను చంద్రబాబు నాయుడు గతంలో ఎప్పుడో అమ్మి వేశారని అయినా ఈ విధంగా అబద్ధాలు ప్రచారం చేయటం జగన్మోహన్ రెడ్డికి మామూలైపోయిందన్నారు. వైసిపి జిల్లా నాయకులు సైతం జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేకపోయినా ఇష్టా రీతిన దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం నాయకులు బ్లాక్ మార్కెట్ కి యూరియాను తరలించారని అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. అబద్ధాలు చెబుతున్న వైసీపీ నాయకులకు చెంపపెట్టులా ప్రతి పిఏసిఎస్ లలో యూరియా నిల్వలు రైతులకు అందుబాటులోనే ఉన్నాయని తెలిపారు. రైతులెవ్వరు ఈ దుష్ప్రచారాన్ని విశ్వసించాల్సిన పని లేదన్నారు.

గతంలో వైసిపి హయాంలో రైతుల్ని నానా ఇబ్బందులు పెట్టినా ఆ పార్టీ నాయకులు నేడు రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాలి అని అనుకుంటే కుదరదన్నారు. ఈ అంశాన్ని రైతులు సైతం గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పల్లి భీమరావు, గనిశెట్టి వీరేష్, పోలాబత్తుల సుబ్రహ్మణ్యం, మాకే నాగభూషణం, దునబోయిన ఏడుకొండలు, అప్పారి శ్రీను, మెడిది వెంకటేశ్వరరావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్తను తొలగించడం మరచిన ర్యాలి పంచాయతీ సిబ్బంది
### చెత్తకు నిలయంగా మారిన ర్యాలి గ్రామ ఎస్సి ఏరియాలో 80 కాలనీ వాలీ బాల్ కోర్ట్ వెనుకభాగం

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆత్రేయపురం – ఆత్రేయపురం మండలంలో ర్యాలి గ్రామం జనాభా పరంగా మేజర్ పంచాయతీ. రాష్ట్ర పంచాయతీ శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా, వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తడి, పొడి చెత్తను సేకరించి, వాటిద్వారా ఆదాయం సృష్టిస్తున్న సమయంలో ర్యాలి గ్రామం పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంతో చెత్తను సేకరించడం ఏదో తూ తూ మంత్రంగా చేస్తున్నారు. దీనితో అక్కడ చెత్త కుళ్ళిపోయి చెడు వాసన, కుక్కలు ఆ వ్యర్దాలను రోడ్డుమీదకు లాగి అక్కడే ఒకదానితో ఒకటి పెద్దగా అరచుకోవడం తో చుట్టుప్రక్కల వాళ్ళు భయందోళనతో ఉండాల్సి వస్తుంది. అదే చెత్తవల్ల దోమలు భయంకరంగా పెరిగిపోయి పిల్లలు జ్వరాల బారిన పడుతున్నారు. తడి, పొడి చెత్త సేకరించే ట్రాక్టర్లు ఉన్నప్పటికీ వాటిని పర్యవేక్షంచే అధికారులు లేకపోవడం తో ఎస్సి ఏరియా లోని 80కాలనీ వద్ద ఉన్న వాలీ బాల్ కోర్ట్ వెనుక పెద్ద పెద్ద పిచ్చి మొక్కలు పెరిగి పాములకు, విషపూరిత పురుగులు నిలయంగా మారిపోయింది. అదే రోడ్డులో రోజూ స్కూల్ పిల్లలు వెళ్ళివస్తూ ఉంటారు. ఇక్కడే చిన్నపిల్లలు ఉన్న కుక్క అక్కడే ఉండి, అటువైపు వచ్చిపోయే వాళ్ళను కరుస్తూ ఉంటుంది. మంగళవారం ఒక మహిళను పిల్లల కుక్క కరిచింది. ఈ విషయంపై స్థానికులు పంచాయతీ సెక్రటరీ కి ఫోన్ ద్వారా తెలిపినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి దీనిపై స్పందించి అక్కడ పేరుకుపోయినా చెత్తతో పాటు పిచ్చి మొక్కలను తొలగించాల్సిందిగా కోరుచున్నారు.

## పింక్ మూన్ టెక్నాలజీస్ తో నన్నయ వర్సిటీ ఎంవోయూ

ప్రజా భూమి ప్రతినిధి
రాజానగరం



పింక్ మూన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారితో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మంగళవారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన సమావేశంలో వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అధ్యక్షతన రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, పింక్ మూన్ టెక్నాలజీస్ సిఈఓ టి.నాగమల్లేశ్వరరావు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేసి పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈ ఎంవోయూ ద్వారా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని అన్ని ఐటి మరియు సాఫ్ట్‌వేర్ సంబంధిత ప్రక్రియలకు సాంకేతిక మద్దతు, కన్సల్టెన్సీ మరియు పరిష్కారాలను అందిస్తుందన్నారు. విశ్వవిద్యాలయం యొక్క డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం మరియు విద్యా మరియు పరిపాలనా అవసరాలకు మద్దతు ఇవ్వడం దీని లక్ష్యమన్నారు. అడ్మినిస్ట్రేటివ్ మరియు విద్యా ప్రక్రియల ఆటోమేషన్, సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ల అభివృద్ధి, సర్వర్‌లు, క్లౌడ్ హోస్టింగ్, నెట్‌వర్కింగ్ మరియు సైబర్ సెక్యూరిటీతో సహా ఐటి మౌలిక సదుపాయాల మద్దతు లభిస్తుందన్నారు. ఐటి, సాఫ్ట్‌వేర్ పరిష్కారాలకు సంబంధించిన ఉమ్మడి ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు మరియు విద్యార్థుల ప్రయోజనకరమైన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, పింక్ మూన్ టెక్నాలజీస్ సిఈఓ టి.నాగమల్లేశ్వరరావు, డైరెక్టర్ కంప్యూటర్ సెంటర్ డా.డి.లత, ఐ.క్యూ.ఎ.సి. డైరెక్టర్ డా.వి.పెర్సిస్, లీగల్ ఆఫీసర్ ఎన్.నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## సేవాకార్యక్రమాలతో ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలు
### బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు



ప్రజాభూమి,రామచంద్రపురం.

దేశ ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలు సేవాకార్యక్రమాలతో ప్రజలు సమక్షంలో ఘనంగా నిర్వహించాలని బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా సేవాపక్వాడ కార్యసాల నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సేవాపక్వాడ కన్వీనర్ కో కన్వీనర్లతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ నెల 17 వ తేదీన ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవాపక్వాడ్ 2025 పక్షోత్సవాలు గురించి నిర్వహించిన ఈ వర్కాష్ కి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ రానున్న ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ ద్వారా ప్రజలలో ఆయన పుట్టిన రోజు కార్యక్రమాలు జరపాలని కార్యకర్తలకు సూచించారు. మోడీ ప్రవేశపెట్టిన వికసిత భారత్, ఆత్మ నిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, బిజెపి మండల అధ్యక్షులు ఆకేటి శ్రీ కృష్ణ తదితరులు ఎమ్మెల్సీ సోము వీర్రాజుని ఘనంగా సత్కరించారు. అనంతరం సోము వీర్రాజు పార్టీ శ్రేణులుతో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా బిజెపి ఇంచార్జి కర్రి చిట్టిబాబు, రాష్ట్ర అధికార బిజెపి ప్రతినిధి నల్లా పవన్, పాలూరి సత్యానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, కే.దత్తాత్రేయ,సి.ఎచ్. శ్రీనివాసరావు,గనిశెట్టి వెంకటేశ్వరరావు, నడీమ్పల్లి సుబ్బరాజు,రామచంద్రపురం నియోజకవర్గ బిజెపి మండల అధ్యక్షులు, అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోట సత్తెమ్మ అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ
### ఈనెల 22 నుంచి ప్రారంభం కానున్న దసరా వేడుకలు
### సక్రమంగా పూర్తి చేయాలని అధికారులకు మంత్రి కందుల ఆదేశం

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు



ఈనెల 22 నుంచి ప్రారంభం కానున్న దసరా వేడుకలకు సంబంధించి నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలోని కోట సత్తెమ్మ అమ్మవారి ఆలయంలో గోడపత్రికను మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. దసరా వేడుకల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు సక్రమంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వి.హరి సూర్య ప్రకాష్, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త దేవులపల్లి రవిశంకర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జిజిహెచ్‌లో ఎన్ఐసీయూ ఏర్పాటు చర్యలు వేగవంతం చెయ్యాలి
### శుభ్రత, భద్రత, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ పి.ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమండ్రి ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో నవజాత శిశువుల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ) ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం బొమ్మూరు కలెక్టరేట్‌లో జిజిహెచ్ అధికారులతో సమావేశమై కొత్త విభాగాల ఏర్పాటు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం పరిరక్షణ వంటి అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ జిజిహెచ్ లేఅవుట్ మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆసుపత్రి ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద ఆర్చ్ నిర్మించాలన్నారు. ఆసుపత్రికి ఒకటి లేదా రెండు మాత్రమే ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మిగిలిన మార్గాలను బారికేడ్లు వేసి మూసివేయాలని సూచించారు. ఆసుపత్రిలో ఎల్లప్పుడూ శుభ్రత కొనసాగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. దొంగతనాలు అరికట్టడానికి ఆసుపత్రి లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకి సూచించారు. భద్రతా సిబ్బంది లోనికి వచ్చే వారి, బయటకు వెళ్లే వారి వివరాలు తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. భద్రతా సంస్థలు ఈ బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వర్తించేలా పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చివేసి ఖాళీ స్థలాన్ని ఇతర అవసరాలకు వినియోగించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అవుట్ పేషెంట్ సేవలు సమయానికి ప్రారంభమయ్యేలా టోకెన్ కౌంటర్లు పెంచాలన్నారు. న్యూరో సర్జరీ విభాగానికి అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నందున తాత్కాలికంగా సాంకేతిక నిపుణులను నియమించి, ఆ మేరకు సేవలు అందుబాటులోకి తీసుకుని రావాలని తెలియ చేశారు. సిఎస్ఆర్ నిధుల తో ఎన్ఐసీయూ పరికరాలను అందిస్తామని, ఆసుపత్రి తరఫున మానవ వనరులు సమకూర్చి త్వరలో ఎన్ఐసీయూ సేవలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే మృతదేహాలను తరలించడానికి మహా ప్రస్థానం వాహనాలతో పాటు ప్రైవేటు వాహనాలను కూడా ఎంపానెల్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ ఇంచార్జి సూపరిండెంట్ డాక్టర్ బి. సౌభాగ్య లక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే భాస్కర్ రెడ్డి, జిజిహెచ్ ఆర్ ఎం డాక్టర్ ఆర్ వి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను దగా చేసిన కూటమి ప్రభుత్వం
### వైయస్ఆర్ సిపి ఇంచార్జీ సూర్యప్రకాష్.

ప్రజాభూమి,రామచంద్రపురం.



రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రైతులను అన్నివిధాలా మోసం చేసారని రామచంద్రపురం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జీ పిల్లి సూర్య ప్రకాష్ ఆరోపించారు. ఈమేరకు మంగళవారం రైతు పోరు కార్యక్రమంలో భాగంగా రైతుల పక్షాన వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు పిల్లి సూర్య ప్రకాష్ ఆద్వర్యంలో రైతులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు . ఈసందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హయాంలో ముఖ్యగా రైతులను మోసం చేయడం ఆనవాయితీగా జరుగుతుందని పేర్కొన్నారు. గత 2014, అంతకుముందు టిడిపి ప్రభుత్వంలో రైతులను మోసం,దగా, ద్రోహం, అన్యాయం చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల హామీల్లో బాగంగా గత ప్రభుత్వం కంటే ఎక్కువగా రైతులకు సహాయం చేస్తాననిచెప్పి మోసం చేయడం జరిగిందని తెలిపారు. యూరియాకొరత ఉందని రైతుకి ప్రభుత్వం 270 రూపాయలకు అందించిల్సిన యూరియా బస్తా బయట ఆరువందల రూపాయలకు కొనాల్సన పరిస్థితి నెలకొందని అన్నారు. రైతులకు అన్నివిధాలా వైఎస్ఆర్సీపీ పార్టీ అండగా ఉంటారని ఆయన అన్నారు. అలాగే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నివర్గాల ప్రజలకు అరకొర పథకాలతో మోసం చేయడం జరిగిందని సూర్య ప్రకాష్ అన్నారు. తొలుత కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వైఫల్యాలుపై ఆందోళన కార్యక్రమం చేపట్టి అనంతరం రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ అధికారి దేవరకొండ అఖిలకు రైతుల పక్షాన తమడిమాడ్లతో కూడిన వినతి పత్రం పార్టీ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల పరిశీలకురిలు జక్కంపూడి విజయలక్ష్మి ,రాష్టవిభాగం నాయకులు కొవ్వూరి త్రినాధ రెడ్డి రామచంద్రపురం మండల కన్వీనర్ పోలినాటి వరప్రసాద్ గంగవరం మండలం కన్వీనర్ పెట్టా శ్రీనివాస్ పట్టణ కన్వీనర్ గాదంశెట్టీ శ్రీధర్ రామచంద్రపురం మండల అధ్యక్షులు అంబటి భవానీ. వాడ్రేవు సాయిప్రసాద్ రైతులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మోడరన్ ఐఐటీ విద్యార్థుల ఎడ్యుకేషన్ ఫీల్డ్ ట్రిప్

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణానికి చెందిన ఎస్. ఎం. టి.జిఎండి మోడరన్ ఐఐటి స్కూల్ విద్యార్థులు మంగళవారం ఎడ్యుకేషనల్ ఫీల్డ్ ట్రిప్ నిమిత్తం రాజమండ్రి, బొమ్మూరు, కడియం ,ద్వారపూడి సందర్శించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ బొమ్మూరు పవర్ స్టేషన్ సందర్శన ద్వారా సైన్స్ పరిజ్ఞానాన్ని, గైట్ కళాశాల సందర్శన ద్వారా గణిత పరిజ్ఞానాన్ని, కడియం నర్సరీలు సందర్శన ద్వారా జీవశాస్త్ర పరిజ్ఞానాన్ని, ద్వారపూడి ఆలయాల సందర్శన ద్వారా ఆధ్యాత్మిక భావాన్ని విద్యార్థులు పొందాలనే ఉద్దేశంతో ఈ ఎడ్యుకేషనల్ ఫీల్డ్ ట్రిప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి. వి.రావు మాట్లాడుతూ ఐఐటీ లెజెండ్ డాక్టర్ చుక్కారామయ్య మార్గదర్శకత్వంలో తమ విద్యాసంస్థల్లో ఐఐటీ కోర్సు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక కోర్సు వల్ల విద్యార్థి భవిష్యత్తులో ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి పరీక్షల్లో ఉన్నతమైన ప్రతిభ చూపగలడని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మోడరన్ హైస్కూల్ స్టాఫ్, ఐఐటీ సెక్షన్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## పిహెచ్ డి పొందిన తెలుగు అధ్యాపకురాలు




ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలుగా పనిచేస్తున్న కాకుమాను శ్రీదేవి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి పిహెచ్.డి పొందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ తెలిపారు. ఈమేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం "కనుపర్తి వరలక్ష్మమ్మ రచనలు– పరిశీలన" అనే అంశంపై డాక్టర్ మట్టా విజయశ్రీ పర్యవేక్షణలో సమర్పించిన ఈ పరిశోధనాత్మక గ్రంథానికి డాక్టరేట్ లభించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## సొమ్ములు రికవరీ ముగ్గురు ముద్దాయిలు అరెస్టు

ప్రజాభూమి,
రామచంద్రపురం.



దారిదోపిడి దొంగల నుండి సుమారు 78 వేల రూపాయలు సొమ్ములు రికవరీతోపాటు ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు రామచంద్రపురం సిఐ బి . వెంకటనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు రామచంద్రపురంలో ఆయన స్థానికులు సమావేశం వివరాలు వెల్లడించారు. కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, ఆదేశాల మేరకు రామచంద్రాపురం డిఎస్పీ బి. రఘువీర్ ఆధ్వర్యంలో, రామచంద్రాపురం సిఐ వెంకటనారా యణ ఆయన సిబ్బందితో కలసి మంగళవారం తాళ్ళరేవు మండలం లచ్చిపాలెం ఏరియా బై పాస్ రోడ్డులో రోబరీ కేసు లోని ముద్దాయిలను అదుపులో తీసుకుని అరెస్టు చేశారు అరెస్టు చేశారు. తాళ్ళరేవు మండలం గాడిమొగ గ్రామానికి చెందిన ఓలేటి సత్తిబాబు, సంగాడి రాజు,మల్లవరం గ్రామ శివారు పత్తిగొంది కు చెందిన కళ్ళేపల్లి ప్రసాద్,లుఈనెల 3 తేది రాత్రి 11 గంటల సమయంలో ద్రాక్షారామం కు చెందిన యండమూరి శ్రీనివాస్ తాను పనిచేస్తున్న నగల దుకాణం మూసివేసి, ఇంటికి తిరిగి వెళుతున సమయంలో, కే.గంగవరం మండలం అద్దంపల్లి గ్రామం దేవంగుల శ్మశానవాటిక సమీపానికి వచ్చేసరికి ఇద్దరు వ్యక్తులు ఆటోలో వచ్చి ఇనుప పైపుతో కొట్టి, కళ్ళపై కారం చల్లి సుమారు 10 గ్రాముల పాత బంగారం, శాంసంగ్ ఎం–21 సెల్ ఫోన్, రూ.5000/– నగదు తో పాటు షాపు కు సంబందించిన రసీదులు, తాళాలు అన్నీ ఉన్న ఎపి 05 డివై3597 నెంబరు గల నీలం రంగు యాక్టివా మోటార్ సైకిల్ ను (మొత్తం అన్నింటి విలువ సుమారు రూ.78,000/–) దోచుకుని పోయిన కేసుని గంగవరం పోలీసులు నమోదు చేయగా మంగళవారం ఈకేసులో ముద్దాయిలను చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నారు. వీరినుండిబంగారు,వెండి ఆభరణాలు, కొంత సొమ్ము తోపాటు యాక్టీవా మోటారు సైకిలు రికవరీ చేసారు. కాగాఓలేటి సత్తిబాబు ఇంటి వద్ద కిరాణా షాప్ నడుపుకుంటూ అప్పుడప్పుడు చేపల వ్యాపారంకూడా చేస్తూ జీవిస్తున్నాడు. చెడు వ్యాసనాలకు బానిస అయ్యిబెట్టింగ్ లలో ఎక్కువ డబ్బు . పోగొట్టుకొని అప్పులపాలై ఉన్నాడని దీంతో ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే కోరికతో మిగిలిన ఇద్దరితో కలిసి ఈ నేరానికి పాల్పడ్డాడని నట్లు తెలిపారు. అలాగే సంగాడి రాజు చేపల చెరువుల దగ్గర పట్టిన చేపలను ఆటో లో మార్కెట్ కు తీసుకువెళ్ళి అమ్ముకుంటూ ఆ పని లేనప్పుడు ఆటోలో పాసింజర్లను తిప్పుకుంటూ జీవిస్తున్నాడు. సులువుగా డబ్బులు సంపాదించాలనే కోరికతో మిగిలిన ఇద్దరితో కలిసి ఈ నేరానికి పాల్పడ్డాడుతున్నాడు. కళ్ళేపల్లి ప్రసాద్ ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తుంటూ ప్రస్తుతం నీలపల్లికి చెందిన దుర్గారావు వద్ద తాళారేవు బైపాస్ దగ్గర ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తున్న తరుణంలో సులువుగా డబ్బులు సంపాదించాలనే కోరికతో మిగిలిన ఇద్దరితో కలిసి ఈ నేరానికి పాల్పడుతున్నట్లు సిఐ వెంకట నారాయణ పేర్కొన్నారు. తక్కువ సమయంలో రోబరీ కేసును ఛేదించటంలో కృషి చేసిన రామచంద్రాపురం డిఎస్పీ రఘువీర్ , రామచంద్రాపురం సిఐ ఎం వెంకట నారాయణ , పామర్రు ఎస్ఐ– ఎస్ .కె.జానీ బాషా, సిబ్బందిని జిల్లా ఎస్పీ కృష్ణారావు,అభినందించారు.

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo APTEL/25/A2316,,. Cell : 9502116677